# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 102 ఆదివారం 04 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# రైలు ప్రమాద ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన ప్రధాని

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

ఒడిశా లోని బాలాసోర్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటనలో గాయపడి కటక్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం సాయంత్రం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండామని భరోసా ఇచ్చారు. వారికి అందుతున్న వైద్యసహాయాన్ని మంత్రులు, అధికారులతో కలిసి స్వయంగా సమీక్షించారు. ఒడిశాలోని బాలాసోర్‌లో మూడు రైళ్లు ఢీకొన్ని కనీవినీ ఎరుగని మహావిషాదంలో సుమారు 288 మంది మృత్యువాత పడగా, 900 మంది వరకూ గాయపడి కటక్‌లోని పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. బాధితులను పరామర్శించే ముందు ప్రధాని నేరుగా ప్రమాద స్థలికి చేరుకుని అక్కడి పరిస్థితిని సమీక్షించారు. రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రైల్వే అధికారులతో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైల్వే అధికారులు ప్రాథమిక నివేదికను ప్రధానికి వివరించారు. అనంతరం మోదీ నేరుగా కటక్ చేరుకుని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ఓదార్చారు.

## షాక్ లోనే ప్రయాణికులు

ఒడిశా ట్రైన్ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతోంది. కొందరు తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్నారు. ఇంకొందరు ప్రాణాలతో పోరాడుతున్నారు. అదృష్టవశాత్తూ కొంతమంది స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి షాక్‌లోనే ఉన్నారు. ఇప్పుడిప్పుడే కాస్త తేరుకుంటున్నారు. ఏం జరిగిందో మీడియాకి వివరిస్తున్నారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న కార్మికులు ప్రమాదాన్ని గుర్తు చేసుకుని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. "నేను అప్పటి వరకూ పడుకుని ఉన్నా. టాయిలెట్ కోసం అని అప్పుడే లేచి బాత్‌రూమ్‌లోకి వెళ్లాను. ఉన్నట్టుండి ఏమైందో తెలియదు కోచ్ మొత్తం ఊగిపోయింది. అంతా క్షణాల్లోనే జరిగిపోయింది. కోచ్ అదుపు తప్పి పడిపోతుందని నాకు తెలుస్తూనే ఉంది. మేం తేరుకునే లోపే ప్రమాదం జరిగింది. ఎలాగోలా కోచ్‌లో నుంచి బయటకు వచ్చాను."

## లూప్ లైన్ లోకి కోరమాండల్

02





## నేనే నెంబర్ వన్

**ప్రజా తపన ,వాషింగ్టన్ :**

టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ మరోసారి ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడిగా మారారు. ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను దాటి ఫస్ట్ ప్లేస్‌లోకి దూసుకెళ్లారు. గత కొన్నాళ్లుగా మస్క్ మామ సంపద పెరిగింది. అదే సమయంలో, బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఆస్తుల విలువ తగ్గింది. పారిస్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో, బెర్నార్డ్ ఆర్నాల్ట్‌కు చెందిన ఎల్వీఎంహెచ్ కంపెనీ షేర్లు 2.6 శాతం క్షీణించాయి.

ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడి కిరీటం నెత్తికెత్తుకున్న ఎలాన్ మస్క్ నికర విలువ 192.3 బిలియన్ డాలర్లకు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం, ఎలాన్ మస్క్ మొత్తం ఆస్తులు బుధవారం నాడు 1.98 బిలియన్ డాలర్లు పెరిగాయి. ఈ ఏడాది అతని మొత్తం ఆస్తుల విలువ 55.3 బిలియన్ డాలర్లు పెరిగింది. టెస్లా షేర్లు బాగా పుంజుకోవడంతో మస్క్ సంపద పెరిగింది. మస్క్ మామ మొత్తం ఆస్తుల్లో 71 శాతం వాటా టెస్లా షేర్ల నుంచే వస్తుంది. ఈ షేర్లు ఈ సంవత్సరంలో 66 శాతం ర్యాలీ

## 5 రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి ఈసీ కీలక ఆదేశాలు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

నాలుగైదు నెలల్లో ఐదు రాష్ట్రాల (తెలంగాణ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఛత్తీస్ గఢ్ మిజోరం) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు సంబంధించిన కసరత్తును కేంద్ర ఎన్నికల సంఘం షురూ చేసింది. ఇప్పటికే ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన కసరత్తు చేస్తున్న ఎన్నికల సంఘం.. తాజాగా కీలక ఆదేశాల్ని జారీ చేసింది.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తించకూడదని స్పష్టం చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పోస్టుల్లో మూడేళ్లకు మించి పని చేయకూడదన్న ఆదేశాన్ని జారీ చేశారు. అంతేకాదు.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో




ఎవరూ కూడా తమ రక్త సంబంధీకులు ఎవరూ ఎన్నికల్లో పోటీ చేయటం లేదన్న డిక్లరేషన్ ఇవ్వటంతోపాటు.. తమపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవన్న విషయాన్ని స్పష్టం చేయాలంటున్నారు. అంతేకాదు.. ఎన్నికల విధుల్లో

02

## ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైయస్.జగన్ ఉన్నత స్థాయి సమీక్ష

**ఘటనా స్థలానికి మంత్రి అమర్నాథ్ నేతృత్వంలో ముగ్గురు ఐఏఎస్ల బృందం జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఎంక్వైరీ విభాగాలు ఏర్పాటు ఎమర్జెన్సీ సేవలకోసం విశాఖ సహా ఒడిశా సరిహద్దు జిల్లాల్లో ఆస్పత్రులు అలర్ట్ అధికారులకు సీఎం ఆదేశాలు**



02

## సీబీఐ విచారణకు అవినాష్ హాజరు

**ప్రజా తపన ,హైదరాబాద్ :**

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి సీబీఐ ఎదుట హాజరయ్యారు. మే 31న అవినాశ్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ ను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ప్రతి శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సీబీఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆయన ఈ విచారణకు హాజరయ్యారు.కాగా మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సూత్రధారిగా ఆరోపణలు



ఎదుర్కొంటున్నారు కడప వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి.ముందస్తు బెయిల్ షరతుల్లో ప్రతి శనివారం సీబీఐ ఎదుట హాజరు కావాలని షరతు వైఎస్ వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ వైఎస్

02

## ఒడిశా రైలు ప్రమాదం వెనుక కుట్రకోణం?

**ప్రజా తపన ,భువనేశ్వర్ :**

ఒడిషాలో శుక్రవారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంపై కీలక విషయాలు వెలుగు చూస్తుండగా.. మరింత కీలక సందేహాలు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే ఈ ఘోర ప్రమాదం విషయంలో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి విపక్షాలు. వీటికి అనుగుణంగా కీబోర్డులకు పనిచెబుతున్న నెటిజన్లు... నైతిక బాధ్యత వహిస్తూ రైల్వే మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ ను తెరపైకి తెస్తున్నారు. ఈ సమయంలో ఈ ప్రమాదం వెనక కుట్ర కోణం దాగిఉందనే అంశం తాజాగా తెరపైకి వచ్చింది.తాజాగా

02



# ఘనంగా సావర్కర్ 140వ జయంతి ఉత్సవాలు

**ప్రజా తపన, మైసూరు**





రాచనగరి మైసూరు నగరంలో కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సావర్కర్ జన్మదిన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.
సావర్కర్ ప్రతిష్టాన, సంస్థ ద్వారా సావర్కర్ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సరస్వతీ సమ్మాన్ పురస్కార గ్రహీతలు ఎస్.ఎల్.బైరప్ప అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమానికి డా. యశస్విని గారు స్వాగత పలుకులు పలికారు, ఈమె సావర్కర్ ప్రతిష్టాన సంస్థకు అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు, సావర్కర్ గొప్పతనాన్ని ఊరువాడలా చాటడానికి సావర్కర్ రథయాత్రను చేశారు. సావర్కర్ సాహిత్యం మీద, జీవితం మీద విశేషంగా కృషి చేసిన వ్యక్తులకు సావర్కర్ ప్రతిష్టాన పురస్కారం అనేది ప్రధానం చేస్తారు. ఈ ఏడు విక్రమ్ సంపత్ అనే చరిత్రకారుడికి ఈ పురస్కారం ప్రధానం చేశారు. చరిత్ర పుటల్లో చిరకాలం నిలిచి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి తన జీవితాన్నే దేశాన్నికి అంకితం చేసిన వ్యక్తి సావర్కర్ అని సావర్కర్ దేశభక్తిని దేశంలోని నలుమూలలకు ప్రచారం చేయడానికి సావర్కర్ ప్రతిష్టానా అనే సంస్థను నెలకొల్పినట్టు డా. యశస్విని తెలియజేశారు. ఈ సంస్థకు సుమారు 200 మంది స్వచ్ఛంద సేవకులు ఉన్నట్లు ఆమె తెలియజేశారు. వీర సావర్కర్ సన్మానం ప్రశస్తి గౌరవ బిరుదులు దేశం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తులకు ఇవ్వడం పరిపాటని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చక్రవర్తి సూలిబెలే ప్రసంగిస్తూ సావర్కర్ ను తాతీయ అని సంబోధించేవారని ఒక చరిత్ర పరిశోధకుడు తెలియజేసినట్టు చెప్పారు. 1857 కన్నా ముందు మన దేశాన్ని పరకీయులు ఏ విధంగా ఆక్రమించుకున్నారో క్షుణ్ణంగా సభకు తెలియజేశారు. దేశం కోసం తన యావత్ జీవితాన్ని ఖర్చు చేసిన సావర్కర్కు ఈ దేశంలోని బ్రిటిష్ పాలకులు బలమైన శిక్షలు వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు, అతి చిన్న గదిలో, 12 గంటల పాటు నిరంతర శ్రమని చేయిస్తూ, కాలకృత్యాలు తీర్చుకోడానికి కూడా ప్రత్యేకమైన గది లేకుండా చేశారని, తినడానికి తిండి కూడా దొరకనంత వాసవికంగా సావర్కర్ ను బంధించారని తెలియజేశారు. సావర్కర్ రాజకీయాల్లోకి అరంగేట్రం చేయకూడదని నిబంధనతోనే ఆయనను జైలు నుండి విడుదల చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మానసికంగా సావర్కర్ కృంగిపోయే లాగా చేయడానికి గది నెంబర్ 52 లో వేశారు ఆ గది ఉరికంబానికి దగ్గరలో ఉండేది, ఉరి తీసే అటువంటి వారిని ప్రతిరోజూ చూస్తూ కృంగిపోయేలాగా చేయాలనేది వారి ఉద్దేశం. మలవిసర్జనకు ఒక చిన్న పార్టీ కుండని ఇచ్చేవారు అందులోనే అతను మలవిసర్జన చేసేవారు అని అత్యంత పాశవిక చర్యలను సభతో పంచుకున్నారు. సావర్కర్ జన్మదినం సందర్భంగా సావర్కర్ గొప్పతనాన్ని గుర్తించు కోవడానికి భారతదేశ నూతన పార్లమెంట్ భవనాన్ని అదే రోజు ప్రారంభించినట్టుగా ఇక్కడ గుర్తు చేశారు. ప్రపంచ పేదరికాన్ని వినిపించే గొంతు భారతదేశం అని ఈ సందర్భంగా ప్రధాని మోదీని పొగడ్తలతో ముంచెత్తారు. సావర్కర్ బతికున్నప్పుడు ఎంత బలంగా ఉన్నారో అంతకు వందరెట్లు ఇప్పుడు బలంగా ప్రజల్లో ఉన్నారని తెలియజేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు సావర్కర్ చేసిన కృషిని వక్తలు కొనియాడారు. హిందూ ముస్లిమ్స్ ఐక్యతను 1857కు పూర్వం ఉన్న స్నేహ పూర్వక వాతావరణాన్ని సావర్కర్ తన రచనలో పేర్కొన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. 1857 తర్వాత దేశంలోని పరిస్థితులు మారడానికి బ్రిటిష్ వాళ్ళే కారణమని పరకీయుల కుట్రలను పంచుకున్నారు. ముస్లిం రాజ్యాలు మన దేశాన్ని ఏ విధంగా ధ్వంసం చేశాయో కళ్లకు కట్టినట్టు చిత్రించారు చక్రవర్తి గారు. కుల మతాల భేదాలు లేకుండా ఈ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షించిన వ్యక్తి సావర్కర్ అని తెలిపారు. అధ్యక్షులుగా ఎస్.ఎల్.బైరప్ప గారు ప్రసంగిస్తూ విక్రమ్ సంపత్ గారు రాసిన సావర్కర్ జీవిత చరిత్రను రెండు సంపుటాలను ఆంగ్లం నుండి కన్నడంలోకి అనువదింప చేయాలని, సావర్కర్ రచనలు నేటి యువత తప్పకుండా అధ్యయనం చేయాలని ఆయన సభా మూలంగా కోరారు. విక్రమ్ సంపత్ చేసిన కృషి అపారమైనదని, సావర్కర్ గురించి ఇప్పటివరకు వచ్చిన పుస్తకాలు ఒక ఎత్తైతే ఈ పుస్తకాలు సమగ్రంగా సావర్కర్ గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. నెహ్రూ, గాంధీజి లో కాలంనాటి రాజకీయాలను ఈ సందర్భంగా ఒకసారి గుర్తు చేశారు. సావర్కర్ ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాకుండా అన్ని వర్గాల వ్యక్తి అని ఆయన తెలియజేశారు.

# రైలు ప్రమాద ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించిన ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

ఒడిశా రైలు ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదిక కీలక విషయాలు వెల్లడించింది. ఇప్పటికే ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయగా...ప్రాథమికంగా ప్రమాదం ఎలా జరిగిందో అంచనా వేశారు అధికారులు. జాయింట్ ఇన్స్పెక్షన్ రిపోర్ట్ ఆధారంగా చూస్తే...12841 కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కి అప్పటికే గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. అప్ లైన్‌లో వెళ్లేందుకు లైన్ క్లియర్ అయింది. అప్పటికే గూడ్స్ లూప్ లైన్‌లో ఉంది. కానీ...కోరమండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి ఎంటర్ అయింది. వేగంగా దూసుకెళ్లి లూప్‌లైన్‌లో ఉన్న గూడ్స్‌ట్రైన్‌ని బలంగా ఢీకొట్టింది. ఫలితంగా...దాదాపు 10-15 కోచ్‌లు పట్టాలు తప్పి పడిపోయాయి. సరిగ్గా అదే సమయానికి యశ్వంతపూర్ ఎక్స్‌ప్రెస్ వచ్చి పట్టాలపై పడి ఉన్న కోరమండల్ కోచ్‌లను ఢీకొట్టి అదుపు తప్పింది. ఇలా ఒక్క చోటే మూడు ప్రమాదాలు జరిగాయని ప్రైమరీ రిపోర్ట్ స్పష్టం చేసింది. అయితే...ప్రస్తుతానికి దీనిపై రైల్వే శాఖ అధికారికంగా స్పందించలేదు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ప్రమాదానికి కారణాలంటే వెల్లడించలేదు. కమిటీ విచారణ పూర్తైన తరవాతే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. రైల్వే సేఫ్టీ కమిషనర్ రిపోర్ట్ వచ్చాకే అసలు కారణాలేంటో తెలుస్తాయని తేల్చి చెప్పారు.

**ఇతర దేశాల దిగ్భ్రాంతి**

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు పాకిస్థాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్. జరిగిన రైలు ప్రమాదంలో వందలాది మంది మరణించడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోర విషాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను. దీంతో పాటు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని ఆయన అన్నారు. అలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు.

# 5 రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి ఈసీ కీలక ఆదేశాలు

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొనే అధికారుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలన్న సూచన చేసింది. అంతేకాదు. జిల్లా స్థాయిలో ఏయే ఉద్యోగులకు నిబంధనలు వర్తిస్తాయన్న వివరాల్ని సర్క్యులర్ లో వెల్లడించారు. అధికారుల బదిలీలు.. పోస్టింగ్ లకు సంబంధించి జులై 31 లోపు ఈసీకి నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఐదు రాష్ట్రాల చీఫ్ ఎన్నికల కమిషనర్లకు లేఖ రాసింది. సో.. ఎన్నికలు ముంగిట్లోకి వచ్చేసినట్లేనని చెప్పక తప్పదు.

# ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైయస్.జగన్ ఉన్నత స్థాయి సమీక్ష

**అమరావతి**

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై సీఎం వైయస్.జగన్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంఓ కార్యాలయ అధికారులతో కలిసి.. ఈ ప్రమాద ఘటనపై ఆయన సమీక్షించారు. తాజా సమాచారం ప్రకారం 237 మంది చనిపోయారని అధికారులు తెలిపారు. క్షతగాత్రుల సంఖ్యకూడా భారీగా ఉందని వివరించారు. సీఎం ఆదేశాలమేరకు తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. ప్రమాద ఘటన జరిగిన ప్రాంతం పరిధిలోని డీఆర్ఎం అధికారి నుంచి సమాచారం తెప్పిస్తున్నామని అధికారులు వెల్లడించారు. అలాగే ఒడిశా ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో కూడా నిరంతరం టచ్లో ఉన్నామని వెల్లడించారు.
- పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నేతృత్వంలో ముగ్గురు ఐఏఎస్ అధికారులతో ఒక బృందాన్ని ప్రమాదం జరిగిన బాలాసోర్ ప్రాంతానికి పంపించాలని సీఎం ఆదేశించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్తోపాటు సివిల్ సప్లైస్ కమిషనర్ అరుణ్ కుమార్, విశాఖలో కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ ఆనంద్, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్ నవీన్లతో కూడిన బృందం వెళ్తోందని అధికారులు తెలిపారు. ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా ఎంక్వైరీ విభాగాలను ఏర్పాటుచేయాలని సీఎం ఆదేశాలతో ఆమేరకు కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని అధికారులు తెలిపారు. రైల్వే అధికారులనుంచి అందిన ప్రయాణికుల పరిస్థితులపై ఆరాతీయడానికి, అలాగే ఎవరైనా ప్రయాణికుల బంధువులు, వారి సంబంధీకుల నుంచి సమాచారం వస్తే వెంటనే స్పందించేలా ఈ ఎంక్వైరీ విభాగాలు పనిచేయాలని సీఎం ఆదేశించారు. దీంతో పాటు ఒడిశా సరిహద్దులకు సమీపంగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో అవసరమైన పక్షంలో అంబులెన్సు పంపించడానికి సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. క్షతగాత్రులకు అవసరమైన పక్షంలో ఉత్తమ వైద్యం అందించడానికి విశాఖ సహా ఒడిశా సరిహద్దుల్లోని ఆస్పత్రులను సన్నద్ధంగా ఉంచాలని కూడా సీఎం అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనకు సంబంధించిన తాజా సమాచారాన్ని

# ఒడిశా రైలు ప్రమాదం వెనుక కుట్రకోణం?

(మొదటిపేజీ తరువాయి)



జరిగిన ఈ ఘోర రైలు ప్రమాదంపై వెస్ట్ బెంగాల్ సీఎం మమత బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఒడిషా రైలు ప్రమాద ఘటన వెనుక కుట్రకోణం ఉండొచ్చని.. ఈ విషయంపై కేంద్రం సమగ్ర విచారణ జరిపించాలని మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. ఇది రాజకీయాలు చేసే సమయం కాదని.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.అయితే ఈ అనుమానపు వ్యాఖ్యలు ఆమె ఊరకే అనలేదని.. ఏదో సంచలనాల కోసం ఈ కామెంట్స్ చేయలేదని చెబుతూ... సరిగ్గా 14ఏళ్ల క్రితం అదే శుక్రవారం రోజు జరిగిన సంఘటనను తెరపైకి తెస్తున్నారు విశ్లేషకులు. అవును... తాజాగా జరిగిన ఘోర రైలు ప్రమాధంతో 2009 నాటి రైలు ప్రమాదాన్ని గుర్తుకుతెస్తోన్నారు పరిశీలకులు. దానికి కారణం... అప్పుడు కూడా సరిగ్గా శుక్రవారం రాత్రి ఏడుగంటల సమయంలో ఇదే కోరమండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైంది.14 ఏళ్ల క్రితం ఫిబ్రవరి 13 2009న ఒడిశాలో కోరమండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైంది. ఆ రోజు కూడా శుక్రవారమే కావడం గమనార్హం. ఆరోజు కూడా రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలోనే ప్రమాదం జరిగింది. అప్పుడు కోరమండల్ ఎక్స్ ప్రెస్ అత్యంత వేగంతో జైపూర్ రోడ్ రైల్వే స్టేషన్ దాటుతోంది. ట్రాక్ మార్చుకుంటున్న సమయంలో అదుపు తప్పడంతో రైలు పట్టాలు తప్పి బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఆ సమయంలో ఇంజిన్ మరో ట్రాక్ మీద పడిపోయింది. ఆ ఘటనలో 16 మంది దుర్మరణం పాలవ్వగా.. పలువురు గాయపడ్డారు.ఇదే క్రమంలో తాజాగా జరిగిన రైల్ ప్రమాధంపై కూడా అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ప్రమాదానికి కారణం సాంకేతిక పరమైన సమస్యనా? లేదా నిర్వహణ లోపమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనికి కారణం... రైల్వే అధికార ప్రతినిధి అమితాబ్ శర్మ తాజా స్పందన అని తెలుస్తుంది. ఆయన కథనం ప్రకారం... తొలుత కోరమాండల్ ఎక్స్ ప్రెస్.. నిలిపి ఉంచిన గూడ్స్ రైలును ఢీకొట్టి పట్టాలు తప్పిందని వాటి బోగీలను బెంగళూరు - హౌడా సూపర్ ఫాస్ట్ రైలు ఢీకొన్నట్లు తెలుల్తుంది.దీంతో ప్రమాదంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ అమితాబ్ శర్మ చెప్పిందే నిజమైతే.. గూడ్స్ రైలు ఉన్న ట్రాక్ పైకి కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ను ఎలా అనుమతించారనేది కీలక ప్రశ్నగా ఉంది. దీంతో మానవతప్పిందం అనే కామెంట్ తెరపైకి వస్తుంది. ఫలితంగా... కుట్రకోణం అనే అంశం కూడా తదనుకునంగా చర్చలోకి రావడం గమనార్హం.

# సీబీఐ విచారణకు అవినాష్ హాజరు

(మొదటిపేజీ తరువాయి)




అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు జూరు చేస్తూ వెకేషన్ బెంచ్ తీర్పునిచ్చింది. అవినాష్ దాఖలు చేసిన పిటిషన్ పై పలు దఫాలుగా సుధీర్ఘ వాదనలు విన్న ధర్మాసనం..షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. ప్రతి శనివారం సీబీఐ విచారణకు హాజరుకావాలని చెప్పింది. అనుమతి లేకుండా దేశం విడిచి పెట్టి వెళ్లరాదని సూచించింది. వివేక హత్య కేసులో విచారణ నుంచి అవినాష్ రెడ్డికి ఊరట లభించినట్లైంది.

**అవినాష్ రెడ్డికి కోర్టు షరతులు**

రూ. 5లక్షల పూచీకత్తుతో రెండు షూరిటీలు
జూన్ 19 వరకు ప్రతి శనివారం సీబీఐ విచారణకు హాజరుకావాలి
ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల మధ్య విచారణకు హాజరు కావాలి
సీబీఐ పర్మిషన్ లేకుండా దేశం విడిచి వెళ్లొద్దు
బెయిల్ నిబంధనలు ఉల్లంఘిస్తే కోర్టుకు వెళ్లొచ్చని సీబీఐకి సూచన
వైఎస్ భాస్కర్ రెడ్డిని ప్రత్యేక కేటగిరి
మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డిని ప్రత్యేక కేటగిరి విచారణ ఖైదీగా చూడాలని సీబీఐ కోర్టు సూచించింది. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేట్‌కు సీబీఐ న్యాయస్థానం శుక్రవారం సాయంత్రం సిఫార్సు చేసింది. ఈ కేసులో ఇదివరకే అరెస్టైన భాస్కర్ రెడ్డి.. తనను ప్రత్యేక కేటగిరీ ఖైదీగా పరిగణించాలన్న ఆయన అభ్యర్థనకు సీబీఐ కోర్టు అంగీకారం తెలిపింది. ఏప్రిల్ 16 నుంచి ఎంపీ అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డి చంచల్ గూడ జైల్లో ఉన్నారు.

# ఏపీలో పెరిగిన అండర్ గ్రౌండ్ వాటర్

**విజయవాడ:**



ప్రస్తుత నీటి సంవత్సరంలో రాష్ట్రంలో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. నీటి సంవత్సరం జూన్ 1తో ప్రారంభమై మరుసటి ఏడాది మే 31తో ముగుస్తుంది. ప్రస్తుత అంటే 2022?23 నీటి సంవత్సరం మరో మూడురోజుల్లో ముగియనుంది. రాష్ట్రంలో ప్రస్తుత నీటి సంవత్సరంలో నైరుతి, ఈశాన్య రుతుపవనాల ప్రభావం వల్ల సగటున 967 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 1,046.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.వర్షాలు సమృద్ధిగా కురవడం.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసంరక్షణ చర్యల వల్ల రికార్డు స్థాయిలో వర్షపు నీరు భూగర్భంలోకి ఇంకింది. భూగర్భజలాలు 961.42 టీఎంసీలయ్యాయి. ఇందులో సాగు, తాగు, గృహ తదితర అవసరాలకు 913.35 టీఎంసీలు వినియోగించుకోవడానికి వీలుందని భూగర్భజల వనరుల అధికారులు లెక్కగట్టారు.కానీ నీటి సంవత్సరం ముగింపు దశకు చేరుకునేటప్పటికి అంటే ఆదివారానికి కేవలం 263.13 టీఎంసీల భూగర్భజలాలను మాత్రమే ప్రజలు వినియోగించుకున్నారు. దీంతో భూగర్భజలాల్లో 650.22 టీఎంసీలు మిగిలాయి. జలసంరక్షణ చర్యల ద్వారా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భంలోకి ఇంకేలా చేసి, భూగర్భజలాలను పెంచడంతోపాటు వాటిని పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భూగర్భజలాల పరిరక్షణలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని అధికారవర్గాలు తెలిపాయి. అక్టోబర్ ఆఖరుకు వర్షాకాలం ముగిసిన తరువాత నవంబర్‌లో రాష్ట్రంలో భూగర్భజలాలు సగటున 6.13 మీటర్లలో లభ్యమయ్యేవి. రాష్ట్రంలో 15 లక్షల వ్యవసాయ బోరుబావులను భూగర్భజలవనరుల శాఖ జియోట్యాగింగ్ చేసింది.వాటికి అదనంగా మరో లక్షకుపైగా వ్యవసాయ బోరుబావులు ఉంటాయని అంచనా. భూగర్భజలమట్టాన్ని 1,806 పిజియోమీటర్ల ద్వారా భూగర్భజలవనరుల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు లెక్కిస్తూ పర్యవేక్షిస్తున్నారు. రబీలో, వేసవిలో సాగు, తాగు, గృహ అవసరాల కోసం బోరుబావుల నుంచి భారీ ఎత్తున ప్రజలు నీటిని తోడేశారు.తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 3.95 మీటర్ల మేర భూగర్భజలాలను తోడేయగా, నెల్లూరు జిల్లాలో అత్యల్పంగా 0.37 మీటర్ల మేర భూగర్భజలాలను వినియోగించుకున్నారు. వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 2.79, శ్రీసత్యసాయి జిల్లాలో 3.29 మీటర్ల మేర రబీలో భూగర్భజలాలను వినియోగించుకున్నారు. నవంబర్ నుంచి మే వరకు సగటున 2.54 మీటర్ల మేర భూగర్భజలాలను వాడుకోవడంతో భూగర్భజలమట్టం 8.67 మీటర్లకు పడిపోయింది. నీటి సంవత్సరం ముగిసేటప్పటికి రాష్ట్రంలో సగటున 8.67 మీటర్లలో భూగర్భజలాలు లభ్యమవుతున్నాయి. బాపట్ల జిల్లాలో కనిష్ఠంగా 3.59 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండగా.. ఏలూరు జిల్లాలో గరిష్ఠంగా 20.95 మీటర్ల లోతుకు వెళ్తేగానీ భూగర్భజలాలు దొరకని పరిస్థితి.వర్షాభావ ప్రాంతాలైన అనంతపురం జిల్లాలో 7.84, శ్రీసత్యసాయి జిల్లాలో 8.35 మీటర్లలోనే భూగర్భజలాలు లభ్యమవుతుండటం గమనార్హం. జూన్ 1 నుంచి కొత్త నీటి సంవత్సరం 2023?24 ప్రారంభమవుతుంది. గతేడాదిలానే ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాల నేపథ్యంలో.. భూగర్భజలాలు పుష్కలంగా పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# వలస నేతల్లో ఆందోళనలు

**కరీంనగర్ :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీలో వలస నేతలకు నిప్పులపై నిల్చున్నట్లు ఉందట. హుజూరాబాద్ ఉపఎన్నిక సమయంలో ఈటల రాజేందర్‌తోపాటు హుజూరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్‌లోని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నేతలు కాషాయ కండువా కప్పుకొన్నారు. హుజూరాబాద్ ఉపఎన్నిక తర్వాత జిల్లా బీజేపీలో ప్రాధాన్యం దక్కుతుందని లెక్కలేసుకున్నారట. అప్పటికే పార్టీ పదవుల కోసం జిల్లాలో సీనియర్లు, జూనియర్లు అనే యుద్ధం జరుగుతోంది. ఈ పోరులో వలస నేతలు గుర్తింపు కోసం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉన్నట్టు చెవులు కొరుక్కుంటున్నారు.ఎమ్మెల్యే ఈటలను కలిసి.. మీతోపాటు బీజేపీలోకి వచ్చాం.. తమకు పార్టీలో తగిన గౌరవం.. గుర్తింపు లేదని చెప్పి వాపోతున్నారట. మూడ్రోజుల క్రితం హుజూరాబాద్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో స్వయంగా ఈటల చేసిన కామెంట్స్ చర్చగా మారాయి. తమ వారికి పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడం లేదని.. అందరూ కలిసి పనిచేసేలా జిల్లా నాయకత్వం చూడాలని ఈటల కోరారు. పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం పనిచేయాలని అనుచరులను బుజ్జగించారట. దీంతో టీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగి.. ప్రస్తుతం బీజేపీలో కనీసం గౌరవ మర్యాదలు దొరకడం లేదని నాలుగు గోడల మధ్య ఆవేదన చెందుతున్నారట వలస నాయకులు.కరీంనగర్ జిల్లా బీజేపీలో నెలకొన్న వర్గ విభేదాలను పార్టీ పెద్దలు పట్టించుకోవడం లేదనే చర్చ ఉంది. ఇప్పటికే జిల్లాలోని బీజేపీ సీనియర్లకు జిల్లా, రాష్ట్ర కమిటీలతో చోటు దక్కలేదు. పలుమార్లు రహస్య సమావేశాలు పెట్టుకోవడం.. ఆ తర్వాత సైలెంట్ కావడం.. ఆపై రచ్చ రచ్చ అవడం పార్టీలో ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. పైగా టీఆర్ఎస్, కాంగ్రెస్‌ల నుంచి వచ్చిన నాయకులను, కార్యకర్తలను బీజేపీలో కలుపుకొని వెళ్లడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదే వైఖరి కొనసాగితే వచ్చే రోజుల్లో పార్టీకి నష్టమే తప్ప లాభం ఉండదని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూడా ఇదే జిల్లా కావడంతో.. ఆయనకు కూడా ఎప్పటికప్పుడు సమాచారం వెళ్తోందట. బయట పడకపోయినా తన వర్గానికి జరుగుతున్న అవమానాలపై ఈటల కూడా సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. మరి.. వలస నాయకుల అసంతృప్తిని చల్లార్చడానికి కమలనాథులు ఎలాంటి మంత్రం వేస్తారో చూడాలి

# తెలంగాణలో డీకే ఆపరేషన్

**బెంగళూరు :**

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కర్ణాటక ఎన్నికల తరువాత కాంగ్రెస్ ఆపరేషన్ తెలంగాణ ప్రారంభించింది. కొత్త పొత్తుల దిశగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా వైఎస్సార్ కుమార్తె షర్మిలతో మంతనాలు మొదలయ్యాయి. ఇప్పటికే ప్రియాంక గాంధీ - షర్మిల మధ్య ఫోన్ లో మంతనాలు జరిగాయని తెలుస్తోంది. ఇప్పుడు వైఎస్ కుటుంబానికి సన్నిహితుడైన డీకే శివకుమార్ రంగంలో కి దిగారు. షర్మిలను ఒప్పించే ప్రయత్నాలు జరుగున్నాయి. ఇదే సమయంలో రేవంత్ కు పార్టీ ట్విస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ పై కాంగ్రెస్ గురి:ఈ సారి ఎలాగైనా తెలంగాణలోకి అధికారంలోకి రావాలనేది కాంగ్రెస్ లక్ష్యం. ఇందుకోసం పార్టీ వీడిన నేతలను తిరిగి రావాలంటూ రాయబారాలు మొదలయ్యాయి. ఎవరైతే రేవంత్ కారణంగా తాము పార్టీ వీడామని చెబుతున్నారో..వారి విషయంలో హైకమాండ్ పూర్తి భరోసా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఏ వ్యవహారమైన పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి జూపల్లి వచ్చే వారం కాంగ్రెస్ లో చేరేందుకు రంగం సిద్దం చేసుకుంటున్నారు. అదే విధంగా కాంగ్రెస్ లో నుంచి బీజేపీ లోచేరిన నేతలతోనూ చర్చలు మొదలయ్యాయి ఇక, తెలంగాణలో భావసారూప్య పార్టీలతో కలిసి వెళ్లాలని కాంగ్రెస్ భావిస్తోంది. అందులో భాగంగా షర్మిలతో మంతనాలు ప్రారంభించిందితెలంగాణలో బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా షర్మిల పోరాటం చేస్తున్నారు. వైఎస్సార్ ఇమేజ్ ను సొంతం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధానమైన రెడ్డి, ఎస్సీ ఓట్ బ్యాంక్ షర్మిల చీల్చే అవకాశం ఉందని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ఇదే సమయంలో రేవంత్ సైతం రెడ్డి వర్గం ఓట్ బ్యాంక్ పైన ఫోకస్ చేసారు. వైఎస్సార్ కాంగ్రెస్ నేతగా ఆయన గురించి ప్రస్తావన చేస్తున్నారు. దీంతో..ఇప్పుడు షర్మిలను తమ వైపు తిప్పుకుంటే తెలంగాణతో పాటుగా భవిష్యత్ లో ఏపీలోనూ కలిసి వస్తుందని కాంగ్రెస్ అధినాయకత్వం అంచనా వేస్తోంది. ఇందులో భాగంగా వైఎస్ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను రంగంలోకి దింపింది. ఇప్పటికే రెండు సార్లు షర్మిలతో డీకే శివకుమార్ చర్చలు చేసారు. రేవంత్ అభ్యంతరాలు:షర్మిల సైతం ఢిల్లీ నుంచి మిస్డ్ కాల్స్ వస్తున్నాయంటూ పరోక్షంగా పొత్తు చర్చలను ప్రస్తావించారు. ఇప్పుడు డీకేతో సమావేశం గురించి వీడియో ప్రత్యేకంగా డీకే కార్యాలయం విడుదల చేయటం కూడా షర్మిలతో పొత్తు ఖరారు సంకేతాలను స్పష్టం చేస్తోందనే అభిప్రాయం ఉంది. కానీ, షర్మిలతో పొత్తును రేవంత్ వ్యతిరేకిస్తున్నారు. షర్మిలతో పొత్తు పెట్టుకుంటే బీఆర్ఎస్ కు అస్త్రంగా మారుతోందని వాదిస్తున్నారు. రాష్ట్రం లో షర్మిల ప్రభావం లేదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, షర్మిల తో పొత్తు విషయంలో రేవంత్ కు పార్టీ ట్విస్ట్ ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. రేవంత్ అభిప్రాయం కంటే డీకే రోడ్ మ్యాప్ కే పార్టీ హైకమాండ్ ప్రాధాన్యత ఇస్తోంది. ఫలితంగా త్వరలోనే కాంగ్రెస్ - షర్మిల పొత్తు అంశం పైన అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం.

# టీడీపీకి అనుకున్నంత ఈజీయే కాదు

**విజయవాడ :**



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు రానున్న ఎన్నికలు సవాల్ అని చెప్పక తప్పదు. వచ్చే ఎన్నికలు పార్టీ మనుగడను కూడా ప్రశ్నార్థకం చేస్తాయి. అధికారం మరోసారి దక్కకపోతే పార్టీ మనుగడ కూడా కష్టసాధ్యమే అవుతుంది. అందుకే చంద్రబాబు తనకు శక్తికి మించి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ నేతల్లోనూ, క్యాడర్ లోనూ కొంత విశ్వాసాన్ని అయితే నింపగలిగారు. కానీ ప్రజలలో మాత్రం ఇంకా విశ్వాసాన్ని నింపలేకపోతున్నారు. అందుకు అనేక కారణాలున్నాయి. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉన్నప్పటికీ ఆయన చెప్పే మాటలకు, ఇచ్చే హామీలకు విశ్వసనీయత లేకపోవడం. దివ్యవాణి వంటి నేతలు పార్టీని వీడటం కూడా పార్టీకి ఇబ్బంది కలిగించేవే. ఆమె చెప్పినట్లుగానే బాబు కొందరి చేతుల్లో బందీ అయ్యారన్నది కాదనలేని వాస్తవం. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన సమాచారాన్ని కొందరు పార్టీ నేతలు చంద్రబాబును తప్పుదోవ పట్టిస్తున్నారన్న దివ్యవాణి మాటల్లో నిజం లేకపోలేదు. అది సరిచేసుకునే వయసు చంద్రబాబుది కాదన్నది కూడా అంతే నిజం. చంద్రబాబుకు సమర్థ నాయకుడిగా పేరుంది. మంచి అడ్మినిస్ట్రేషర్ గా కూడా ఆయన గుర్తింపు పొందారు. దానిని ఎవరూ కాదనలేరు. ఆయన విజన్ ను కూడా ఎవరూ తప్పుపట్టలేరు. కానీ సంక్షేమ పథకాలకు వచ్చే సరికి ఆయనపై పేద, దిగువ, మధ్య తరగతి ప్రజల్లో విశ్వాసం లేదు. ముఖ్యంగా జగన్ అమలు పర్చే వివిధ పథకాలను, కార్యక్రమాలను చంద్రబాబు అధికారంలోకి వస్తే కొనసాగించరన్న నమ్మకం ప్రజల్లో ఉంది. జగన్ వివిధ పథకాల ద్వారా నగదు రూపంలో ఇచ్చే పథకాలు కావచ్చు. ముఖ్యంగా ఆరోగ్య శ్రీ విషయంలో కావచ్చు చంద్రబాబు కొనసాగించరన్న నమ్మకం ఆ వర్గాల ప్రజల్లో బలంగా ఉంది. దాదాపు మూడున్నర కోట్ల మంది వివిధ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారు. మధ్య, ఎగువ తరగతి ప్రజల్లో వైసీపీ పట్ల వ్యతిరేకత కన్పిస్తుంది. అయితే వారిలో ఎంత మంది పోలింగ్ కేంద్రాలకు వస్తారన్నది సందేహమే. ఎందుకంటే వారికి ఎన్నికలపై పెద్దగా నమ్మకం లేకపోవడం, క్యూలైన్లలో నిలబడి నిరీక్షించే ఓపిక లేకపోవడం వంటి కారణాలు ఆ వర్గాలు ఓటింగ్ కు కొంత దూరంగా ఉంటూ వస్తున్నట్లు గత ఎన్నికల పోలింగ్ తీరు చెబుతుంది. ఇక ఉద్యోగస్థుల్లో కొంత వ్యతిరేకత కన్పిస్తుంది. అయినా ఆర్టీసీ వంటి ఉద్యోగులు చంద్రబాబు తమను ప్రభుత్వంలో కొనసాగిస్తారన్న నమ్మకం లేదు. అందుకే ఆర్టీసీ ఉద్యోగులతో పాటు, మరికొన్ని సంస్థల ఉద్యోగులు చంద్రబాబు సంస్కరణల వైపు మొగ్గ చూపుతారన్న సందేహంతో వారు తిరిగి సైకిల్ కు ఓటు వేసే ధైర్యం చేయరన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు భారీగా ఉన్నప్పుడు మాత్రమే విజయం సాధ్యమవుతుంది. దీంతో పాటు స్థానిక ఎమ్మెల్యేల పట్ల ఉన్న వ్యతిరేక కూడా ప్రతిపక్ష పార్టీకి అనుకూలంగా మారతాయి. రెండేళ్ల సమయంలో జగన్ ఆ వ్యతిరేకతను కొంత తగ్గించే చర్యలు చేపట్టే వీలుంది. గతంలో చంద్రబాబు మహాకూటములు ఏర్పాటు చేసినా ఆయన విజయం సాధించలేకపోయారన్న వాదన ఎటూ ఉండనే ఉంది. ఈసారి కూడా అన్ని రాజకీయ పార్టీలు ఏకమయినా తమ విజయం ఖాయమన్న ధీమాలో వైసీపీ ఉంది. అయితే చంద్రబాబు ఈసారి తనకు చివరసారి ఛాన్స్ ఇవ్వాలని ప్రజల ముందుకు వెళ్ళనున్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో నెగ్గుకు రావడం చంద్రబాబుకు అంత సులువు కాదు. జగన్ పై అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత తీవ్రమై అది పోలింగ్ కేంద్రాల వరకూ వస్తేనే బాబుకు విజయం సాధ్యమవుతుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. మరి రానున్న కాలంలో ఏం జరుగుతుందో చూడాలి.

# కోడెల శివరాం తిరుగుబాటు..?

**గుంటూరు** :



సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్ద్ నియామకం టీడీపీలో కాక రేపుతోంది. పార్టీని నమ్మి అధిష్టానం ఆదేశాలు తూచా తప్పకుండా పార్టీ కోసం పాటు పడితే...వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తికి పార్టీ ఇంచార్జ్ పదవులు ఇవ్వటం న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు కోడెల కుమారుడు శివరాం. సత్తెనపల్లి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ నియమకం పార్టీలో తీవ్ర అసహనానికి దారి తీసింది. సత్తెనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పదవి కోసం ప్రధానంగా ముగ్గరు నాయకులు రేస్ లో ఉన్నారు. ఇందులో కోడెల కుమారుడు శివరాం ప్రథమ వరసలో ఉండగా...మాజీ ఎంఎల్ఏ వైవీ ఆంజనేయులు, టీడీపీ యువ నాయకుడు మల్లీ ఆ తర్వాత పొజీషన్ లో ఉన్నారు...ఎవరి ప్రయత్నాలలో వారు ఉన్నారు... వీరిలో ఎవరో ఒకరికి ఇంచార్జ్ పదవి దక్కుతోందని కాన్ఫిడెన్స్ లో ఉన్నారు.. పార్టీ కార్యక్రమాలను పోటిపడి మరీ నిర్వహించే వారు..ఆ ముగ్గరిని కాదని కన్నా లక్ష్మీనారాయణకు ఇంచార్జ్ పోస్ట్ ఇచ్చారు. టీడీపీ పార్టీలో జాయిన తర్వాత ఆయన దృష్టి పెద్దకూరపాడు, గుంటూరు పశ్చిమం వైపే ఉందన్న వార్తలు వచ్చాయి...కానీ నిన్న హటాత్తుగా సత్తెనపల్లి ఇంచార్జ్ గా నియమకం జరగడంతో ఆశావాహులు ఒక్క సారిగా షాక్ కు గురయ్యారు. కన్నా నియామకం వార్త వెలు వడిన వెంటనే తమ అనుచరులతో కోడెల శివరాం సమావేశం ఏర్పాటు చేశారు. వైవీ ఆంజనేయులు, మల్లి కొంతవరకూ సర్థుకు పోయేందుకు సంసిద్దత వ్యక్తం చేశారు . కానీ కోడెల కుమారుడు శివరాం మాత్ర ససేమిరా అంటున్నారు. తన తండ్రి ప్రాతినిధ్యం వహించిన సత్తెనపల్లి నియోజకవర్గం లో ఆయన మరణం తర్వాత పార్టీ కోసం కష్టపడి పని చేశానని చెబుతున్నారు. 2019 ఎన్నికలలో తన తండ్రి కోడెల ?డిపోయన తర్వాత అధికార వైసీపీ పార్టీ నుంచి తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నామని అంటున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు కుటుంబం అనుభవించని తీవ్ర అవమానాలు, పోలీస్ కేసులు ఫేస్ చేసామని చెబుతున్నారు...ఈ ఘోర అవమానాలు భరించ లేక తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నా ధైర్యంగా నియోజకవర్గంలో పార్టీ బాద్యతలు చేపట్టామని అంటున్నారు..పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన తనను కాదని వలస నాయకుడు కన్నాకు పదవి ఇవ్వడం తన ఆబిమానులు జీర్ణంచుకో లేక పోతున్నారని ఉంటున్నారు కోడెల శివరాం..ఆవకాశ రాజకీయాలకు కేరాఫ్ ఆయిన కన్నా కు నియోజకవర్గ ఇంచార్జ్ పదవి అప్పగించడం పార్టీకి కూడా శ్రేయస్కరం కాదంటున్నారు .మిగిలిన ఇద్దరు సైలెట్ అయిన కోడెల శివరాం మాత్రం దిక్కార స్వరం వినిపిస్తున్నారు. తనకు చంద్రబాబు నాయడు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వడం లేదని ఆయనంటున్నరా?. ఐదు లక్షల చందా రాస్తే మహానాడులో తనతో కూర్చుని బోజనం చేసే అవకాశం చంద్రబాబు నాయుడు ఇస్తున్నారు..పార్టీ కోసం ప్రాణాలు అర్పించిన తన తండ్రి...తండ్రి ఆశయాలకు అనుగుణంగా పార్టీకోసం తామ కుటుంబం నిలబడిందని కాని చంద్రబాబు ఐదు నిమిషాలు కేటాయించక పోవడం కోడెలను అవమానించడమే ఆంటున్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న కన్నా టీడీపీ నాయకులను ఇబ్బంది పెట్టిన పరిస్థితులను తాను మర్చిపోలేదని చెబుతున్నారు..కన్నా పెట్టించిన అక్రమ కేసుల నుంచి పార్టీ కార్యకర్తలను అనాడు కాపాడింది తన తండ్రి అని తెలిపారు.. చంద్రబాబు తనను పిలిపించి మాట్లాడాలని కోరుతున్నారు.

# చొల్లంగి లే అవుట్లను పరిశీలించిన అదనపు కమిషనర్

**కాకినాడ**

కాకినాడ నగరపాలక సంస్థకు సంబంధించి 14 నుండి 26 డివిజన్లకు సంబంధించిన గృహ లబ్ధిదారులకు చొల్లంగి , పటవల ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి అక్కడ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని కాకినాడ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు తెలియజేశారు . ఈరోజు పటవల, చొల్లంగి లేఔట్లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఈ లేఔట్ల లో లెవెలింగ్, రోడ్ల నిర్మాణం, మొదలైన పనులు చేపట్టామని రోవర్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో స్టోన్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఇక్కడ చేపట్టామని తెలియజేశారు. ప్రతి లేఔట్ లో సంబంధిత సర్వే రాళ్లపై తప్పనిసరిగా సంబంధిత ప్లాట్ నెంబర్ స్పష్టంగా కనబడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు . అదే విధంగా ఇక్కడ పనిచేసే సిబ్బందికి మంచినీటి సౌకర్యం మరియు తాత్కాలిక షెడ్ల నిర్మాణం చేపట్టాలని తెలియచేస్తూ త్వరలో ఈ లేఔట్లకు సంబంధించి లబ్ధిదారులకు వారికి కేటాయించిన స్థలాలను అప్పగిస్తామని అందుకు గాను ఒక ప్రత్యేకమైన కార్య చరణ ప్రణాళికను రూపొందించామని తెలియజేశారు .

# రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న కర్నాటక మంత్రి

**కర్నూలు**

కర్నూలు జిల్లా, మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ని కర్ణాటక జల వనరుల, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి యన్ యస్. బోసు రాజు దర్శించుకున్నారు. వీరికి శ్రీ మఠం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదింద్ర తిర్థులు శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్ష్చితలతో ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ స్వామి,బిందు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**పీలేరు**



అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లగేజ్ వాహానాన్ని కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా మారింది. పీలేరు పట్టణంలోని జూనియర్ కళాశాల మలుపు వద్ద ఘటన జరిగింది. మృతుడు స్థానిక ఆంధ్ర బ్యాంక్ సమీపంలో నివసిస్తున్న మహమ్మద్ ఇర్షాద్ (29) గా గుర్తించారు. తిరుపతి నుండి మదనపల్లె వైపు వస్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మినీ లగేజ్ వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా మంత్రి హరీష్ రావు జన్మదినోత్సవం

**గజ్వేల్**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు 51వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, కేసరి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు, అనంతరం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి మంత్రి హరీష్ రావు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు, ప్రజలకు ఎల్లవేళలా ఆపదలో అందుబాటులో ఉండే నాయకుడు మన హరీష్ రావు గారు, కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడు, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.

## నేత్రపర్వం.. శ్రీవారికి చాత్మార్ ఉత్సవం

**ఏలూరు**

ద్వారకాతిరుమల వేంకటేశ్వర స్వామికి చాత్మార్ ఉత్సవం శుక్రవారం రాత్రి క్షేత్ర పురవీధుల్లో నేత్రపర్వంగా జరిగింది. తొలుత ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తొళక్క వాహనంపై ఉంచి ప్రత్యేక పుష్పా లంకరణ చేశారు. అనంతరం మూర్తులకు పూజాధికాలు నిర్వహించారు. ఆతరువాత మేళతాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ శ్రీవారు, అమ్మవారు కొలువైన వాహనాన్ని అట్టహాసంగా తిరువీధులకు తీసుకెళ్లారు. ప్రతీ ఇంటి ముందు భక్తులు శ్రీవారికి, అమ్మవార్లకు హారతులు పట్టారు.

## పారిజాత గిరికి పోటెత్తిన భక్తులు

**జంగారెడ్డిగూడెం**

జంగారెడ్డిగూడెం పట్టణంలోని పారిజాత గిరి పై వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. శనివారం స్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ అర్చకులు తెల్లవారుజాము నుంచే స్వామి వారికి పలు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు , అభివృద్ధి కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ప్రధాన అర్చకులు రవి కుమార్ ఆచార్యులు కోరారు.

## శ్రీవారి ఆలయంలో భక్తులతో రద్దీ

**ద్వారాక తిరుమల**

శ్రీనివాసా గోవిందా.. వేంకటరమణా గోవిందా అంటూ స్వామి వారి ఆలయానికి వచ్చిన యాత్రికులు భక్తివిశ్వాసాలతో తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీవారి పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శనివారం భక్తుల రాకతో కళకళలాడింది. స్వామికి ప్రీతికరమైన రోజు కావడంతో ఆలయానికి దాదాపు 15వేల మంది పైబడి యాత్రికులు వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించినట్లు ఆలయవర్గాలు భావిస్తున్నాయి. ఆలయానికి వచ్చిన పలువురు యాత్రికలు ముందుగా కేశఖండనశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి సాధారణ దర్శనానికి 3 గంటల పైబడి సమయం పట్టింది. అలాగే వైకుంఠ క్యూ కాంప్లెక్స్ లో ఐదు కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి అలాగే శ్రీవారి నిత్యార్థిత కల్యాణంలో దాదాపు 80 జంటలు పాల్గొని స్వామి వారి కల్యాణమహోత్సవాన్ని కనులారా తిలకించారు భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల ఘర్షణ

**యాదాద్రి**

భువనగిరి మండలం బొల్లెపల్లి రైతువేదికలో దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అడ్డుకున్నారు. రెండు నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయకుండా, సంబరాలు ఎందుకని ప్రశ్నించారు. రైతు సమస్యలపై రాష్ట్ర ఆయిల్ పేడ్ చైర్మన్ కంచర్లరామకృష్ణ రెడ్డిని నిలదీసారు. కాంగ్రెస్ నాయకులను అడ్డుకునేందుకు టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. దాంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇరు వర్గాలు .. రైతు వేదికలోనీ కుర్చీలను విసిరేసుకున్నారు.

# మోడీ అమెరికా టూర్ పై ఆసక్తి

**న్యూయార్క్ :**

ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఖరారైన విషయం తెలిసిందే. జూన్ నెలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అధ్యక్షుడు జో బిడెన్, ఆయన భార్య జిల్ బిడెన్ తో కలిసి ప్రధాని మోడీకి ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని వైట్‌హౌస్ బుధవారం వెల్లడించింది. జూన్ 22న ప్రధాని మోడీ కోసం వైట్‌హౌస్‌లో డిన్నర్‌ను ఏర్పాటు చేస్తారని వైట్‌హౌస్ తెలిపింది. ప్రధాని మోదీ పర్యటనతో భారత్, అమెరికాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు మోదీ చాలా సార్లు అమెరికా పర్యటన వెళ్లినా ఈసారి మాత్రం ఈ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. దీనికి కారణం ఈ పర్యాటనలో భాగంగా భారత్, అమెరికాల మధ్య ఫైటర్ జెట్ ఇంజిన్‌పై మెగా డీల్ కుదరనుంది. ఈ ఒప్పందం కుదిరితే జెట్ ఫైటర్ ఇంజన్‌లను తయారు చేసే ప్రపంచంలో ఐదో సూపర్ పవర్‌గా భారత్ అవతరించనుంది. ఇప్పటి వరకు అమెరికా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్ మాత్రమే ఈ రంగంలో ఉన్నాయి. ఈ ఒప్పందం ద్వారా మోదీ ప్రభుత్వం కూడా స్వయం సమృద్ధి భారత్ కలను నెరవేర్చుకోవాలనుకుంటోంది. ఈ ఒప్పందం కుదిరితే ఆసియాలోనే జెట్ ఇంజన్లను తయారు చేస్తున్న ఏకైక దేశంగా భారత్ అవతరిస్తుంది. రష్యాలోని కొంత భాగం కూడా ఆసియా లోపలికి వచ్చినప్పటికీ. ఈ ఒప్పందానికి సంబంధించి భారత్ చాలా కాలంగా అమెరికాతో చర్చలు జరుపుతోంది. ఇప్పుడు ప్రధాని మోదీ పర్యటనలో ముద్ర వేయవచ్చని భావిస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికా రక్షణ సాంకేతికతను ఎవరితోనైనా పంచుకునే ముందు వందసార్లు ఆలోచించేది. అమెరికా కూడా తన భాగస్వామ్య దేశాలతో రక్షణ సాంకేతికతను పంచుకోలేదు. అయితే అమెరికాతో జెట్ ఇంజన్లను తయారు చేసేందుకు సాంకేతికతను బదిలీ చేయాలని భారత్ పట్టుబడుతోంది. దీనికి సంబంధించి, ఫిబ్రవరిలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, అతని అమెరికన్ కౌంటర్ జాక్ సుల్లివన్ మధ్య చర్చలు జరిగాయి. ఇప్పుడు అమెరికా రక్షణ మంత్రి వచ్చే వారం భారత్‌కు వస్తున్నారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఇరు దేశాల మధ్య చర్చలు జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 21 నుంచి 24 వరకు అమెరికా పర్యటనలో ఉండనున్నారు. ఈ టూర్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెరపడుతుందననే చర్చ జరుగుతోంది. ఈ డీల్‌కు భారత్, అమెరికాలోని కంపెనీలను కూడా ఎంపిక చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. భారత్ నుంచి ప్రభుత్వ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నేతృత్వంలో ఉంటుంది. అమెరికా నుంచి జనరల్ ఎలక్ట్రిక్ ఉండనుంది. ఈ రెండు కంపెనీల భాగస్వామ్యంతో భారత్‌లో ఫైటర్ జెట్ ఇంజన్లను తయారు చేయనున్నాయి. భారత్-అమెరికా మధ్య జరగనున్న అతిపెద్ద రక్షణ ఒప్పందం ఇదేనని భావిస్తున్నారు. ఈ ఒప్పందం తర్వాత ఇరు దేశాల రక్షణ రంగంలో విప్లవాత్మక మార్పులు కనిపించనున్నాయి.

# గోదావరి జిల్లాల్లో వారాహి యాత్ర

**కాకినాడ :**

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం కోసం ప్రత్యేకంగా రూపొందించిన వాహనం వారాహి. ఈ ప్రచార వాహనంతో ప్రజల్లోకి రావాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఈ మేరకు వారాహి రూట్ మ్యాప్ సిద్ధం చేసింది జనసేన. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. వారాహి రూట్ మ్యాప్ వివరాలను వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లాలో అన్నవరంలో సత్యదేవుని దర్శించుకున్న తరువాత జనసేనాని పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఈ నెల 14 నుంచి ప్రారంభం అవుతుందని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం, పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి గన్నవరం, రాజోలు.. అక్కడి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు, నర్సాపురం, భీమవరంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కొనసాగుతోందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన నేతలు నేడు సమావేశమై చర్చించిన అనంతరం వారాహి రూట్ మ్యాప్ విడుదల చేశారు. క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు, అధిక సమయం ప్రజల మధ్య గడిపేలా జనసేన నేతలు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ప్రతి నియోజకవర్గంలో పవన్ ప్రజల మధ్య అధిక సమయం గడపాలన్న ఆయన కోరిక మేరకు జనసేన నేతలు చర్చించి వారాహి రూట్ మ్యాప్ తయారు చేశామన్నారు నాదెండ్ల. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఏ సమస్యలతో బాధ పడుతున్నారో తెలుసుకునేందుకు వారాహి యాత్ర దోహదం చేస్తుందన్నారు. పార్టీకి సంబంధించిన నేతలు, వీర మహిళలు సైతం వారాహి యాత్రలో పాల్గొని పవన్ కళ్యాణ్ కు సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో మార్పు కోసం, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం అన్నారు. ఇది ఎన్నికల ప్రచారం కాదని, ప్రజలకు మరింత దగ్గర కావాలని పవన్ వారాహి యాత్రకు శ్రీకారం చుట్టనున్నారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. పవన్ కళ్యాణ్ త్వరలో చేపట్టే వారాహి యాత్రపై ఉభయ గోదావరి జిల్లాల పార్టీ అధ్యక్షులు, పి.ఎ.సి. సభ్యులతో మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ శుక్రవారం మధ్యాహ్నం సమావేశమై చర్చించారు. పవన్ యాత్రకు ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేయాలని జనసేన శ్రేణులకు నాదెండ్ల సూచించారు. ఏపీలో ఎన్నికల ప్రచారం కోసం పవన్ కల్యాణ్ వారాహి వాహనం తయారుచేయించారు. ప్రచార వాహనం వారాహితో పవన్ ప్రజల్లోకి వెళ్తారని జనసేన నేతలు పలుమార్లు చెప్పారు. కానీ అందుకు అనువైన సమయంగా భావించి త్వరలోనే వారాహితో పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి వెళ్లనుండటంపై ఆ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి జిల్లాలతోనే పవన్ వారాహి అందుబాటులోకి రానుందని తెలుస్తోంది.

# బద్వేలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరు ?

### తెలుగుదేశం పార్టీలో అదే చర్చ

**బద్వేలు**



బద్వేలు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవరనే విషయంపై కొన్ని రోజులుగా విస్తృతంగా చర్చ సాగుతుందిఈ విషయంపై స్థానిక పార్టీ పెద్దలు ఏమాత్రం నోరు మెదపడం లేదు కానీ కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో కొత్త అభ్యర్థి పోటీ చేస్తారని పార్టీ కీలక నేతలే ప్రవేట్ సంభాషణలో చెబుతున్నారు కొత్త అభ్యర్థి ఎవరనేది ఇప్పటికీ స్పష్టం కావడం లేదు ఇప్పటికే నలుగురు వ్యక్తులు పార్టీ టికెట్ కోసం పోటీ పడుతున్నట్లు సమాచారం ఎన్నికల్లో ఎంతైనా ఖర్చు చేస్తామని పార్టీ టికెట్ నాకే కావాలని వారు పట్టుబడుతున్నట్లు సమాచారం ఈ విషయంలో కూడా పార్టీ కీలక నేతలు వారికి ఇప్పటివరకు ఎలాంటి హామీ ఇవ్వలేదని సమాచారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయం తీసుకు వెళ్లినట్లు సమాచారం స్థానికంగా ఒక అభిప్రాయానికి వచ్చి నాకు చెబితే మీరు ప్రతిపాదించిన అభ్యర్థికి పార్టీ టికెట్ ఇస్తామని చంద్రబాబు నాయుడు చెప్పినట్లు ఇక్కడ ప్రచారం జరుగుతుంది పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె తనయుడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి ప్రతిపాదించిన వారికి పార్టీ అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ప్రకటిస్తారని అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర కడప జిల్లాలో ప్రవేశం జరిగినప్పుడు నుంచి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ కుమార్ రెడ్డి లోకేష్ వెంటనే నడుస్తూ చాలా బిజీగా ఉన్నారు గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీని ఎలాగైనా గెలిపించాలని వారు పట్టుదలతో ఉన్నారు ఈ మేరకు బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పార్టీ గతంలో కంటే మరింత బలంగా ఉండేందుకు కృషి చేస్తున్నారు ఈ మేరకు వారు పావులు కదుపుతున్నారురాజకీయ ఎత్తు గడలో భాగంగా ఎవరు ఊహించని వ్యక్తిని పార్టీ అభ్యర్థిగా ప్రతిపాదన చేస్తున్నట్లు సమాచారం అసెంబ్లీ ఎన్నికలు త్వరలో వచ్చే అవకాశం ఉందని అందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితమే బహిరంగంగా ప్రకటించారు అందుకు తగ్గట్టుగానే బద్వేల్ నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది బద్వేలు అసెంబ్లీ రిజర్వు అయిన తర్వాత జరిగిన నాలుగు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది ఒకప్పుడు బద్వేలు నియోజవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది మంత్రి వీరారెడ్డి మృతి చెందిన తర్వాత తెలుగుదేశం పార్టీకి ఎదురుదెబ్బ తగులుతూ వస్తుంది వీరారెడ్డి మృతి చెందిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన కూతురు విజయమ్మ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి అప్పట్లో 19 వేల ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు ఆ తరువాత తెలుగుదేశం పార్టీకి విజయమే లేకుండా పోయింది త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ధీమాగా ఉన్నారు విజయమ్మ రితేష్ కుమార్ రెడ్డి కూడా అంతే ధీమాతో ఉన్నారు బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పార్టీ పటిష్టత కోసం వారు ఎప్పటినుంచో ప్రయత్నాలు ముమ్మారం చేశారు కానీ పార్టీ అభ్యర్థి ఎవరనే విషయంపై ఇప్పటికీ సరైన స్పష్టత లేకుండా పోయింది జరగబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా కొత్త వ్యక్తి వస్తారని కీలక నేతల మాటలను బట్టి చెప్పకనే తెలిసిపోతుంది

## బద్వేలు ఫారెస్ట్ రేంజర్ గా ఉదయ్ దీప్

**బద్వేలు**

బద్వేలు ఫారెస్ట్ రేంజర్ గా ఉదయ్ దీప్ నియమితులయ్యారు ఆయన అనంతపురం జిల్లా పెనుగొండ రేంజర్ గా పనిచేస్తున్నారు బదిలీల్లో భాగంగా ఆయనను బద్వేల్ లో నియమించారు ఇక్కడ పనిచేస్తున్న రేంజర్ మధుబాబును అనంతపురం జిల్లా గుత్తిరేంజర్ గా బదిలీ చేశారు కొత్త రేంజర్ గా నియమింపబడిన ఉదయ దీప్ మరో మూడు నాలుగు రోజుల్లో బద్వేల్ లో బాధ్యతలు స్వీకరిస్తారని సమాచారం

## బీజేపీ ఎంపి ని అరెస్టు చేయాలి

**హైదరాబాద్**

ఉప్పల్ రింగు రోడ్డులో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసనక దిగారు. రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ ను తక్షణమే అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బొంతు శ్రీదేవి , బన్నాల గీతా ప్రవీణ్ లతో పాటు పెద్దఎత్తున మానవహారం లో పాల్గొన్నారు. బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెజ్లర్ల పై లైంగిక వేధింపుల కేసులో తన ఎంపిని కాపాడుకోవటానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తామని తెల్లారి లేస్తే ఉపన్యాసాలు ఇచ్చేవారు , దేశం కోసం పతకాలు తెచ్చిన వారిని అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. మహిళా రెజ్లర్లకు న్యాయం చేసే వరకూ తమ ఉద్యమం కొనసాగిస్తామని బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు

## హార్డెక్స్ కార్మికులకు మద్దతు

**సంగారెడ్డి**

కార్మికుల హక్కులు కాలరాయాలని చూస్తే సహించేది లేదని టిఆర్ఎస్ కేవీ రాష్ట్ర నాయకుడు వరప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఏ బొల్లారంలోని హార్టెక్స్ రబ్బరు పరిశ్రమ గేటు ముందు 14రోజులుగా ఆందోళన చేస్తున్న కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. అంతకుముందు పరిశ్రమ గేటు నుంచి హార్టెక్స్ రబ్బరు గోడౌన్ వరకు పాదయాత్ర చేసిన వరప్రసాద్ రెడ్డి కార్మికులకు దీక్షా శిబిరం ఖర్చులకు గానూ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరి వీడి కార్మికులకు ఇవ్వవలసిన కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకూ కార్మికులకు చెల్లించాల్సిన ఈ ఎస్ ఐ, పిఎఫ్ బాకాయిలు మూడు కోట్లు తక్షణమే చెల్లించాలని వరప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లారంలో మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానికులు, పరిశ్రమ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం మండనున్నఎండ

**విజయవాడ**

ఆదివారం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 44ీఅ - 45ీఅ ల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరించింది. ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలి. ప్రయాణాల్లో ఉన్నవారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## ప్రమాదానికి అసలు కారణం

కోరమాండల్ రైలు ప్రమాదానికి సిగ్నల్ అండ్ టెలి కమ్యూ?నికేషన్ టెక్నికల్ సమస్యేనని స్పష్టం చేసింది. వేగంగా వస్తున్న కోరమాండల్ ఎక్స్ ప్రెస్ కి రూ?ట్ ఇవ్వడానికి అదే ట్రాక్ మీదున్న గూ?డ్స్ ని లూప్ లోకి రైల్వే అధికారులు పంపారు. అయితే మెయిన్ లైన్లో 110కిలోమీటర్ల వేగంతో వస్తున్న కోరమాండల్ బహెనాగ్ రైల్వే స్టేషన్ కు వచ్చాక సిగ్నలింగ్ లోపంతో లూప్ లైన్లో కి వెళ్లిపోయింది. అయితే సిగ్నల్ ప్యానెల్ లో మాత్రం ఆ ట్రైన్ మెయిన్ లైన్ గానే చూపించింది. అదే మెయిన్ లైన్ అనుకుని లూప్ లైన్లో వెళ్లి అదే ట్రాక్ పై ఉన్న గూడ్స్ ని ఢీకొట్టింది కోరమాండల్. కోరమాండల్ భోగీలు గూడ్స్ రైలు భోగీల పైకి ఎక్కాయి. ఈ ఘటనతో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ భోగీలు పక్కనే ఉన్న మరో ట్రాక్ పై పడ్డాయి. పదహారు నిమిషాలు తర్వాత పక్క ట్రాక్ మీదకు వచ్చిన యశ్వంత్ పూర్ ఎక్స్ ప్రెస్ కోరమాండల్ భోగీలను ఢీకొట్టింది.

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కాకినాడ**

అర్హులైన నిరుపేదలకు సి.ఎం. జగన్మోహన రెడ్డి ప్రభుత్వం ఇళ్ళ పట్టాలను మంజూరు చేసి., ఇళ్ళ నిర్మాణాలకు రుణ సౌకర్యం కల్పించిందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కాకినాడ రూరల్ మండలం పండూరు చెరువు వద్ద పి.వెంకటాపురం గ్రామ ప్రజలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. తహశీల్దార్ మురార్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చిన ఘనత సి.ఎం. జగన్మోహన రెడ్డి కే దక్కుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు అతిధుల చేతుల మీదుగా ఇళ్ళ స్థలాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎల్.పి.ఒ. పాఠంశెట్టి నారాయణమూర్తి, జెడ్.పి.టి.సి నురుకుర్తి రామకృష్ణ, వైసిపి నాయకుడు గోపిశెట్టి బాబ్జీ,పి.వెంకటాపురం వైస్ ప్రెసిడెంట్ పెంకే సోమరాజు, పండూరు వైస్ ప్రెసిడెంట్ వలవల వెంకటేశ్వరరావు ఎం.పి.టి.సి. నందిపాటి శ్రీను, ధర్మరాజు, నందిపాటి సత్తిబాబు, బాలు, తోటకూర శ్రీనివాస్, రాంబాబు, మాజీ వైస్ ఎం.పి.పి. కర్రి గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ గూటికి కేశినేని...

**విజయవాడ :**

బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) వ్యవహారం తీవ్ర స్థాయిలో చర్చనీయాశంగా మారింది. వరుసగా ఆయన చేస్తున్న కామెంట్స్‌తో ఆయన పార్టీ మారతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కేశినేని నాని బెజవాడ నుంచి వరుసగా రెండు సార్లు తెలుగు దేశం పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించారు. ఆయన వ్యవహారం ఆది నుంచి రాజకీయాల్లో చర్చకు దారితీస్తోంది. తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ఉద్దేశించి గతంలో ఆయన హాట్ కామెంట్స్ చేశారు. అవి కూడా వైరల్ అయ్యాయి. అంతే కాదు ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబుకు స్వాగతం చెప్పే క్రమంలో కూడా ఆయన అనుచితంగా ప్రవర్తించారు. టీడీపీ పార్లమెంట్ సభ్యులంతా చంద్రబాబును కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం చెప్తే కేశినేని నాని మాత్రం తిప్పి కొట్టారు. అప్పట్లో అదో సంచలనంగా మారింది. అధినేత ముందే అసహనం వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో నాని చుట్టూ ప్రచారాలు కమ్ముకున్నాయి. అధినేత అంటే లెక్కలేకుండాపోయిందంటూ, నానిని కేంద్రంగా చేసుకొని సొంత పార్టీకి చెందిన నాయకులే పోస్టలు పెట్టారు. అప్పుడే పార్టీని వీడుతున్నారంటూ ప్రచారం జరిగింది. అయితే ఆ తరువాత చంద్రబాబు కేశినేని నాని కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొనటంతో అంతా సైలెంట్ ఐపోయింది.కేశినేని నాని ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులతో టచ్‌లోకి వెళుతున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ప్రజాప్రతినిదులు ఎదురు పడినప్పుడు పలకరించుకోవటం సహజం. అయితే అధికారిక కార్యక్రమాల్లో మాత్రం అధికార పార్టీ, ప్రతిపక్ష నేతలు దూరంగా ఉంటారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు .అంతే కాదు తాను పార్లమెంట్ సభ్యుడిగా నిధులు ఇచ్చాను కాబట్టి పాల్గొంటున్నాను అంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రతిపక్షం నేతలు పాల్గొనటం పెద్ద నేరం కాదు. అదో సంప్రదాయం. ఇందులో తప్పుపట్టాల్సిన పని లేదు. కానీ రాజకీయలపై సొంత పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్సే దుమారాన్ని రేపుతున్నాయి. పార్లమెంట్ సగ్మెంట్ పరిధిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాజకీయంగా నాని క్లోజ్‌గా ఉంటున్నారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక అరుణ్ కుమార్‌తో అధికారిక కార్యక్రమంలో పాల్గొని నాని కామెంట్స్ చేశారు. పనిలో పనిగా మైలవరం నియోజకవర్గానికి చెందిన శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్‌తో కూడ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో తాను స్వతంత్రంగా పోటీ చేస్తానేమో అంటూ నాని వ్యాఖ్యలు చేయటం తీవ్ర దుమారాన్ని రాజేశాయిపార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రాసుకొని తిరగడంతో పార్టీ మార్పుపై పుకార్లు మొదలయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బెజవాడ పార్లమెంట్ స్థానం నుంచి నాని పోటీ చేస్తారంటూ పొలిటకల్ వాట్సాప్ గ్రూపుల్లో తిరుగుతోంది. మరి కొందరైతే ఆదివారం తన అభిమానులతో సమావేశం పెట్టారని, ఆ రోజే తేలిపోతుందంటున్నారు. వీటిపై నానిని సంప్రదించేందుకు ప్రయత్నిస్తే బిగ్గరగా నవ్వారు. చాలా బాగుందంటూ స్పందించారు.

పార్టీలోకి ఆహ్వానించిన అయోధ్య రామిరెడ్డి

విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని నానిపై వైసీపీ రాజ్యసభ ఎంపీ అయోధ్య రామిరెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. కేశినేని నాని చాలా మంచి వ్యక్తి అని, ఆయన వైసీపీలోకి వస్తే ఆహ్వానిస్తామని తెలిపారు. మొన్న కేశినేని నానిపై నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు పొగడ్తలు కురిపించారు. ఈలోపే వైసీపీ ఎంపీ అయోధ్య రామిరెడ్డి ప్రశంసించడం ఆసక్తికరకంగా మారింది. ప్రతిపక్ష టీడీపీకి చెందిన కేశినేని నానిపై అధికార వైసీపీ నేతలు వరుసపెట్టి ప్రశంసలు కురిపించడం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.కేశినేని నాని వైసీపీలో చేరాలని ఆ పార్టీ నేతలు ఆహ్వానించడం ఇప్పుడు బెజవాడ పొలిటిక్స్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎవరితోనైనా కలుస్తానని, అభివృద్ధి కోసం వైసీపీ నేతలతో కూడా కలిసి పనిచేసేందుకు సిద్దమని కేశినేని నాని ఇటీవల



చేసిన వ్యాఖ్యలు టీడీపీ వర్గాలను అసంతృప్తికి గురి చేశాయి. ఈ తరుణంలో నానిపై వైసీపీ నేతలు ప్రశంసలు కురిపిస్తుండటం, తమ పార్టీలో చేరాలని ఆహ్వానించడంతో తెలుగు తమ్ముళ్లలో కన్ఫ్యూజన్ నెలకొంది. కేశినేని నాని, వైసీపీ నేతల మధ్య జరుగుతున్న ప్రశంసల ఎపిసోడ్ ఎటువైపు దారి తీస్తుందనే చర్చ టీడీపీలో జరుగుతోంది. కొంతకాలంగా చంద్రబాబుతో కేశినేని నానికి కాస్త గ్యాప్ ఏర్పడింది. తన తమ్ముడు కేశినేని చిన్నికి చంద్రబాబు ప్రాధాన్యత ఇస్తుండటంతో నాని అసంతృప్తితో ఉంటున్నారు. దీంతో చంద్రబాబుకు దూరంగా ఉంటూ వస్తోన్నారు. గతంలో చంద్రబాబు, టీడీపీని విమర్శిస్తూ నాని చేసిన ట్వీట్లు వివాదాస్పదంగా మారాయి. కృష్ణా జిల్లాలో పలువురు నేతలతో నానికి పొసగడం లేదు. ఇవి అధిష్టానం దృష్టికి వెళ్లడంతో నానిపై చంద్రబాబు సీరియస్ అయినట్లు కూడా ప్రచారం జరిగింది. వచ్చే ఎన్నికల్లో నానికి ఎంపీ టికెట్‌పై కూడా ఎలాంటి క్లారిటీ రావడం లేదు. చిన్నికి టికెట్ కేటాయిస్తారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో టీడీపీలో నాని అసంతృప్తిగా ఉన్నట్లు చెబుతున్నారు.

# హిమాచల్, కర్ణాటక... ఇప్పుడు తెలంగాణ ప్రియాంక అడుగులు

**హైదరాబాద్ :**

హిమాచల్ విజయంతో ఊపిరి తీసుకుని, కర్ణాటక గెలుపుతో మంచి జోష్ మీదున్న కాంగ్రెస్ పార్టీ ఈ సంవత్సరం చివర్లో జరిగే తెలంగాణ, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ సత్తా చూపి, 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించి కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా తెలంగాణపై ప్రత్యేక దృష్టిని కేద్రీకరించిన కాంగ్రెస్ ప్రచార బాధ్యతలు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రాకు అప్పగించినట్లు తెలుస్తోంది. అంతే కాదు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ప్రియాంక రాష్ట్రం నుంచి లోక్ సభకు పోటీచేస్తారని పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ప్రియాంకా వాద్రా చాలా కాలంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఒక దశలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు భువనగిరి ఎంపీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి మధ్య మాటల యుద్ధం గీతలు దాటి, పతాక స్థాయికి చేరిన సమయంలో ప్రియాంక జోక్యంతోనే ఆ వివాదం సర్దు మణిగిందని అంటారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో కోమటి రెడ్డి వెంకట రెడ్డికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి



వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు, ఆపై అటు నుంచి ఇటు నుంచి అటు పేలిన తూటాల నేపధ్యంలో తమ్ముడు రాజగోపాల రెడ్డి బాటలో కోమటి రెడ్డి వెంకట రెడ్డి కూడా పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమయ్యారు.. బీజేపీ పెద్దలతోనూ చర్చలు జరిపారు. అయితే, ఆ సమయంలో ప్రియాంక జోక్యం చేసుకుని కోమటి రెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడిన తర్వాతనే ఆయన మెత్తబడి, ఎన్నికల సమయంలో వివాదాలకు దూరంగా ఉండేందుకు విదేశాలకు వెళ్ళారని అంటారు. అయితే అది ఎంతవరకు నిజం అనేది పక్కన పెడితే కోమటి రెడ్డి ఢిల్లీ వెళ్లి ప్రియాంకతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆ తర్వాతనే తాను పార్టీ మారుతున్నానని వస్తున్న వార్తలను ఖండించారు. అందుకే కావచ్చు కోమటి రెడ్డి వెంకట రెడ్డి పార్టీలో కొనసాగడానికి ప్రియాంక చూపిన చొరవే కారణమని అంటారు. అలాగే రేవంత్ రెడ్డికి అనుకూలం అనే ముద్ర పడిన మాణిక్యం ఠాగూర్ ను పార్టీ రాష్ట్ర ఇన్చార్జి బాధ్యతల నుంచి తప్పించి, మాణిక్‌రావ్ ఠాక్రేకు బాధ్యతలు అప్పగించడం వెనక ప్రియాంక పాత్ర కీలకమని అంటారు. ప్రియాంక వాద్రాకు ఎన్నికల బరిలో దిగి, పార్లమెంట్ లో పాదం మోపాలనే కోరిక చాలా బలంగా వుంది. అందులో సందేహం లేదు. 2019 ఎన్నికల్లోనే ఆమె యూపీలో వారాణాసి నుంచి ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోటీ చేసేందుకు సై అన్నారు. అయితే, ఎందుకనో ఏమో కానీ రాహుల్ గాంధీ అడ్డుపుల్ల వేశారు. ఆ తర్వాత యూపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ప్రియాంక ప్రచార బాధ్యతలు భుజానికి ఎత్తుకున్నారు. అయితే, 2019 లోక్ సభ ఎన్నికల్లో 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చిత్తుగా ఓడిపోయినా నేపధ్యంలో ప్రియాంక యూపీ మీద ఆశలు వదులుకున్నారనీ, అప్పటి నుంచే ఆమె పార్లమెంట్ ఎంట్రీకి తెలంగాణను వేదికగా ఎంచుకున్నారని అంటారు.అందుకే స్వామి కార్యం, స్వకార్యం అన్నట్లుగా ఉభయ తారకంగా ప్రియాంక తెలంగాణ బాధ్యతలు తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో ఇందిరా గాంధీ పోటీ చేసిన మెదక్ లేదా, కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న నల్గొండ జిల్లా నుంచి లోక్ సభకు ప్రియాంక పోటీ చేస్తారని అంటున్నారు. కోమటి రెడ్డి వెంకట రెడ్డి ఈసారి తాను నల్గొండ్ నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తానని ప్రటించిన నేపధ్యంలో ప్రియాంక ప్రస్తుతం కోమటి రెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న భువనగిరి లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయచ్చని అంటున్నారు. అందుకే కొద్ది రోజుల క్రితమే రాష్ట్రానికి వచ్చిన ప్రియాంక. మరోసారి తెలంగాణ పర్యటనకు రానున్నారని తెలుస్తోంది. మే నెల 9వ తేదీన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగించుకుని నేరుగా హైదరాబాద్‌లో జరిగిన యూత్ డిక్లరేషన్ సభలో ఆమె పాల్గొన్నారు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కాగా ఇప్పుడు ప్రియాంక మరోసారి రాష్ట్ర పర్యటనకు వచ్చేందుకు సిద్దమైనట్లు సమాచారం. జూన్ చివరి వారం లేదా జులై మొదటివారంలో ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనకు వచ్చేందుకు షెడ్యూల్ ఖారు అయిందని అంటున్నారు.మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభకు టీపీసీసీ ప్లాన్ చేస్తోంది.ఈ సభలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించనున్నారని సమాచారం. ఈ సభలో పాల్గొనేందుకు ప్రియాంకగాంధీ రానున్నారని తెలుస్తోంది. సో.. తెలంగాణలో కాంగ్రెస్ లో ఇక ప్రియాంక ముద్ర కనిపిచడం ఖాయమని అంటున్నారు. ప్రియాంకం మొదలు కానుందని అంటున్నారు


# అభివృద్దే అజేండగా మునిసిపల్ స్టాండింగ్ కమిటి సమావేశం

**మేయర్ శిరీష, కమిషనర్ హరిత**

**తిరుపతి అభివృద్ధికి నిరంతరం కృషి : డిప్యూటీ మేయర్ భూమన అభినయ్**

**తిరుపతి**

తిరుపతి నగర పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ తిరుపతి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటి సమావేశంలో ఆమోదం తెలిపినట్లు తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి అభివృద్ధికి నిరంతరం కృషి చేసే విధంగా పనులు చేపడుదామని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. ప్రజాభివృద్ధికి పాటుపడుదామని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం జరిగిన స్టాండింగ్ కమిటి సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, స్టాండింగ్ కమిటి సభ్యులు, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణ, స్టాండింగ్ కమిటి



సభ్యులు నరసింహాచారి, గణేష్ పాల్గొని అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం జరిగింది. స్టాండింగ్ కమిటి ఆమోదించిన ముఖ్య అంశాలను మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత వివరిస్తూ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సూచనలు మేరకు ఓల్డ్ వెంకటేశ్వర థీయోటర్ వద్ద రైల్వే లైన్ పై ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ గతంలో 80 లక్షలు ఆమోదం పొంది, నేడు సవరించిన అంచనాలతో 1 కోటి 10 లక్షలు కేటాయించాలని ఆమోదం తెలపడం జరిగింది. జరిగిందన్నారు. ఫ్రీ లెఫ్టల ఏర్పాటులో భాగంగా పద్మావతి మహిళా యూనివర్సిటీ వద్ద ఫ్రీ లెఫ్ట్ కోసం 26 లక్షల 50 వేల రూపాయాలను కేటాయించడం జరిగిందన్నారు. భవానినగర్లో డ్రైన్ పైన కవరింగ్ స్లాబ్స్ వేయుటకు 42 లక్షలు మంజూరు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి సూచించిన మేరకు హెడ్ పోస్ట్ ఆఫిసు నుండి హరిణి అపార్ట్మెంట్ వరకు పెద్ద కాలువను మార్చుటకు, గంగమ్మ గుడి ఆర్చ్ వద్ద నుండి వెల్లు పెద్ద కాలువపై స్లాబులు ఏర్పాటుకు 49 లక్షల 65 వేల రూపాయాలు కేటాయింపు. భవానినగర్ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ప్రక్కన పాడైపోయిన రోడ్డుపై కొత్త రోడ్డు వేయుటకు 42 లక్షలు, రైల్వే కాలనీలో నూతన సచివాలయ బిల్డింగ్ కొరకు 25 లక్షలు, మధుర నగర్లో పాడైన భూగర్భ డ్రైనేజి స్థానంలో కొత్తగా ఏర్పాటుకు 21 లక్షలు, 50వ వార్డులో కుమార్ చికెన్ సెంటర్ నుండి మానస సరోవర్ హోటల్ వరకు కొత్త రోడ్డు నిర్మించుటకు 49 లక్షల 85 వేల రూపాయాలు మంజూరుకు ఆమోదం. శ్రీనగర్ కాలనీ, ఎస్.ఎల్.వి నగర్ ప్రాంతాల్లో కొత్త రోడ్లు, కాలువలు నిర్మించుటకు 34 లక్షల 75 వేలు, 50వ వార్డు టీచర్స్ కాలనీ నందు కొత్తగా త్రాగునీటి పైపులు, సిసి రోడ్డు వేయుటకు 23 లక్షలు, తూకివాకం డ్రైవేస్ట్ షెడ్ కు సిమెంట్ కాంక్రీట్ రాంప్స్, ఫైర్ సేఫ్టి మోటర్స్ రూమ్, వెట్ వేస్ట్ ప్లాట్ ఫార్మ్ కు పెన్సింగ్ ఏర్పాటుకు 30 లక్షల 80 వేలు, 1వ వార్డు శ్రీసాయి విష్ణు లే అవుట్ ప్రాంతంలో కొత్తగా కాలువలు నిర్మించుటకు 16 లక్షల 50 వేలు, 49వ వార్డు అరుణోదయ నగర్ నందు కొత్త సిసి రోడ్ల కోసం 19 లక్షల 70 వేల రూపాయాలు కేటాయించడం జరిగింది.

## రావిచెట్టు కూలి ఆలయ గోడ ధ్వంసం

**మదనపల్లె**

అన్నమయ్య జిల్లా రావిచెట్టు కొమ్మ పడిపోవడంతో మదనపల్లె పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ దెబ్బతింది. గురువారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రాంతంలో వాహనాల రద్దీ, భక్తుల సంచారం ఎక్కువగా ఉంటుంది. అర్ధరాత్రి రావిచెట్టు కొమ్మ పడటంతో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కాలేదు.

## మెదక్ లో కిలేడీ లేడీ

**మెదక్ :**

డబ్బుంటేనే కిక్.. అందునా అధిక వడ్డీ వస్తుందంటే, ఎవరు టెంప్ట్ అవ్వకుండా ఉంటారు చెప్పండి? నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చని భావించి, వెంటనే ముందుకొస్తున్నారు. అలాగే ఒక మహిళ అధిక వడ్డీ వస్తుందని, తనకు తెలిసిన ఓ మహిళకు అప్పుగా భారీ డబ్బులు ఇచ్చింది. తీరా వడ్డీ అడిగే సమయానికి ఆమె ప్లేటు ఫిరాయించడంతో.. లబోదిబోమంటోంది. ఆ కిలాడీ లేడీ పన్నిన పన్నాగానికి.. పాపం ఆ మహిళ రూ.41 లక్షలకు పైగా డబ్బులు పోగొట్టుకోవలసి వచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే..మెదక్‌లోని జేఎన్‌రోడ్డులో కృష్ణవేణి, హన్మంత్ అనే దంపతులు నివాసముంటున్నారు. వీళ్లు పాపన్నపేట మండలం పొద్చన్‌పల్లిలో ఉన్న తమ నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాల భూమిని కొంతకాలం క్రితం రూ.60 లక్షలకు అమ్మారు. అప్పటి నుంచి తెలిసిన వారికి వడ్డీకి డబ్బులు ఇస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా.. కృష్ణవేణికి కొన్ని రోజుల క్రితం గజ్వేల్‌కు చెందిన వడ్డీవ్యాపారం చేసే ఓ మహిళతో పరిచయం ఏర్పడింది. నీ దగ్గరున్న డబ్బిస్తే.. అధిక వడ్డీ ఇప్పిస్తానని కృష్ణవేణిని నమ్మించింది. తనకు ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో.. కృష్ణవేణి తన భర్తకు తెలియకుండా ఆ మహిళకు మూడేళ్ల వ్యవధిలో రూ.32 లక్షలు ఇచ్చింది. డబ్బు ఎప్పుడు ఇస్తావని అడిగిన ప్రతీసారి.. వడ్డీతో సహా ఇస్తానని చెప్తూ వచ్చింది. మూడేళ్లు గడిచినా నయా పైసా ఇవ్వకపోవడంతో.. కృష్ణవేణికి అనుమానం వచ్చి, విషయాన్ని తన భర్త హన్మంత్‌తో సహా కుటుంబసభ్యులకు తెలియజేసింది.అప్పుడు హన్మంత్ సదరు మహిళతో మాట్లాడగా.. ఆమె మరో ప్లాన్ వేసింది. తనకు మరో 9.40 లక్షలు ఇస్తే మొత్తం 41.40 లక్షలు అవుతుందని.. అందుకు తాను వడ్డీతో కలిపి మొత్తం రూ.57 లక్షలు ఇస్తానని నమ్మబలికింది. దాంతో హన్మంత్, అతని కొడుకు కలిసి ఆమె అకౌంట్‌కి డబ్బులు పంపించారు. అయితే.. అనుకున్న సమయానికి డబ్బులు ఇవ్వకపోవడంతో, వాళ్లు సదరు మహిళను నిలదీశారు. అప్పుడు ఆ మహిళ, అసలు మీరు నాకు డబ్బులే ఇవ్వలేదంటూ ప్లేటు ఫిరాయించారు. దీంతో వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమెని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి విచారించగా.. వాళ్లు తనకు డబ్బులు ఇవ్వలేదని, వారివద్ద సాక్ష్యం ఉంటే కోర్టుకు వెళ్లమని చెప్పింది. ఈ దెబ్బకు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్

**హైదరాబాద్**

కేసీఆర్ దొర ప్రసంగమంతా అబద్ధాలమయం..అరచేతిలో వైకుంఠమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. పదేండ్లలో కేసీఆర్ సాధించింది అప్పులు, ఆత్మహత్యలు, కమీషన్లు. రాష్ట్రాన్ని చూసి దేశం నివ్వెరపోతుందో లేదో కానీ కేసీఆర్ కమీషన్లు, కబ్జాలు, దందాలు చూసి దేశమే నవ్వుకుంటుంది. సకల జనుల పోరాటాన్ని తెలంగాణ రూపంలో దొర చేతిలో పెడితే... రాష్ట్రాన్ని అప్పులపాలు, అధోగతి పాలు జేసి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఎడమకాలు చెప్పుకింద తొక్కిపెట్టాడు. సర్వతోముఖాభివృద్ధి, ఉజ్వల ప్రగతి అంటే ఏంటి దొరా? నిధులు, నీళ్ళు, నియామకాలను మంటగలపడమా? రెండు సార్లు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టడమా? తలసరి ఆదాయం రూ.3.17 లక్షలకు పెరిగితే .. ఒక్కొక్కరి మీద రూ.1.50లక్షల అప్పు ఎందుకు ఉన్నట్లు? 2014లో రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్ రాష్ట్రం.. 2023 నాటికి 5 లక్షల కోట్ల అప్పులకు ఎందుకు చేరుకున్నట్లు? రెప్ప పాటు కరెంట్ కోతలు లేవని చెప్పి.. డిస్కంలను రూ. 26వేల కోట్ల అప్పుల్లోకి ఎందుకు నెట్టినట్లు..? 24 గంటల ఉచిత విద్యుత్ అని చెప్పి.. 9గంటలు కూడా ఇవ్వకపోవడం విద్యుత్ విజయమా! ఉమ్మడి రాష్ట్రంలోనే 18 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి బీజం పడితే.. కొత్తగా మీరు సాధించింది ఏంటి? భూపాలపల్లి ప్లాంట్ వైయస్ఆర్ ప్రారంభించినదే కదా..? జైపూర్, భద్రాద్రి ప్లాంట్లకు బీజం వేసింది కూడా మహానేతనే కదా? ఐదేండ్లలోనే మహానేత వైయస్ఆర్ 40 లక్షల పక్కా ఇండ్లు కట్టిస్తే.. తొమ్మిదేండ్లలో లక్ష ఇండ్లు కట్టలేని నువ్వు.. ఇండ్లు లేని 36లక్షల మంది ఆత్మగౌరవాన్ని కాపాడినట్లా..! 1.30 లక్షల మందికే ఈ దఫా దళితబంధు ఇస్తే.. మిగతా 18 లక్షల కుటుంబాల ఆత్మగౌరవం ఎక్కడ పోయినట్లు..? జలయజ్ఞం ప్రాజెక్టులను సొంత ప్రాజెక్టులుగా చెప్పుకోడానికి కేసీఆర్ కి సిగ్గుండాలి. ఆనాడే 30 లక్షల ఎకరాలకు తడిపిన ఘనత వైయస్ఆర్ ది అయితే.. – డిజైన్ మార్చి లక్ష కోట్లకు పెంచి లక్ష ఎకరాలకు నీళ్ళు ఇవ్వలేని కాళేశ్వరం కట్టి మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దని అన్నారు.

## ట్యాంక్ బండ్ పై రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్**

హైదరాబాద్ ట్యాంక్బండ్ పై జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ట్రావెల్స్ బస్సు ఓవర్ టేక్ చేయబోయి ముందెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనదారుడుకి తీవ్ర గాయాలు కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. గమనించిన అక్కడి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు.

# నిందితుడు డీఈ రమేష్ కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సిట్

**హైదరాబాద్ :**

టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో నిందితుడిగా ఉన్న డీఈ రమేష్.. కస్టడీ కోరుతూ సిట్ అధికారులు నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. 10 రోజులు కస్టడీ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై నిందితుడి తరఫు న్యాయవాది కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో డీఈ రమేష్ కీలక పాత్ర పోషించినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హైటెక్ మాస్ కాపీయింగ్ కు పాల్పడిన నిందితుడు భారీగా డబ్బు సంపాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సిట్ అధికారులు భావిస్తున్నారు.ఓ ఇన్విజిలేటర్ సాయంతో ప్రశ్నలు తెలుసుకున్న డీఈ రమేష్ బ్లూటూత్ సాయంతో పరీక్షా కేంద్రంలో కూర్చున్న వాళ్లకు సమాధానాలు చేరవేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఆ తర్వాత సురేష్ అనే వ్యక్తి సాయంతో డీఏవో, ఏఈఈ ప్రశ్నాపత్రాలను లీక్ చేసి చాలా మందికి అమ్ముకున్నట్లు దర్యాప్తులో తేలింది. రమేష్ తో చేతులు కలిపిన ఇన్విజిలేటర్లతో పాటు అతని నుంచి ప్రశ్నాపత్రాలు కొనుగోలు చేసిన వారిని గురించి కూడా కనుక్కునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలోనే డీఈ రమేష్ ను కస్టడీలోకి తీసుకొని ప్రశ్నిస్తే.. మరికొంత మంది గురించి తెలిసే అవకాశం ఉంటుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. మూడ్రోజుల క్రితమే ఎలక్ట్రానిక్ డివైజ్ వాడి టీఎస్ పీఎస్సీ ఎగ్జామ్ రాసిన ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రశాంత్, మహేష్, నవీన్ అనే ముగ్గురు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. రమేష్ ద్వారా ఏఈఈ పేపర్ ను నిందితులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేక దర్యాప్తు టీమ్ టీఎస్ పీఎస్సీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే 45 మందిని అరెస్టు చేయగా, సోమవారం మరో ముగ్గురు నిందితుల్ని అరెస్ట్ చేశారు దాంతో యాఖూఅ ఖజీజూవతీ ఒవజీని కేసులో మొత్తం అరెస్టుల సంఖ్య 48కు చేరుకుంది. సోమవారం అరెస్టయిన వారిలో సైతం ఏఈఈ పేపర్ కొనుగోలు చేసిన వారే ఉన్నారు. ఆదివారం రమేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయగా, అతడు రవికిషోర్ నుంచి ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పేపర్లను కొనుగోలు చేసినట్లు విచారణలో అంగీకరించాడు. అయితే రమేష్ సైతం మరో 20 మందికి ఏఈఈ పేపర్ విక్రయించినట్లు చెప్పాడు. కోచింగ్ సెంటర్లో పరిచయమైన వారికి పేపర్ అమ్మినట్లు సిట్ అధికారులు వివరాలు సేకరించారు. రమేష్ ఇచ్చిన సమాచారంతో సోమవారం నాడు ప్రశాంత్, మహేష్, నవీన్ అనే ముగ్గురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు.వరంగల్ జిల్లాలో విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజనీర్గా పని చేస్తున్నాడు రమేష్. అశోక్ నగర్ లోని ఓ కోచింగ్ సెంటర్ రమేష్ ఫ్యాకల్టీగానూ పనిచేస్తున్నాడు. అదే సెంటర్ లో కోచింగ్ తీసుకుంటున్న ప్రశాంత్, మహేష్, నవీన్ అనే ముగ్గురికి ఏఈఈ పేపర్ విక్రయించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. అయినప్పటికీ ఎగ్జామ్ హాల్ కు వీళ్లు బ్లూ టూత్ లతో వెళ్లారు. రమేష్ బయట నుంచి ఆన్సర్లు చెబుతుంటే రోబో, శంకర్ దాదా సినిమా సీన్ తరహాలో ముగ్గురు నిందితులు ఆన్సర్లు విని ఓఎంఆర్ లో బబులింగ్ చేసినట్లు గుర్తించి అధికారులు షాకయ్యారు. అసలు ఎగ్జామ్ హాల్ కు చిన్న వస్తువు తీసుకెళ్లినా అనుమతి లేదు, మరి నిందితులు బ్లూ టూత్ డివైజ్ లతో ఎలా ఎగ్జామ్ హాల్ లోకి వెళ్లారు.. ఏ సెంటర్ లో ఎగ్జామ్ రాశారు అనే కోణంలోనూ దర్యాప్తు చేపట్టింది సిట్. వీరికేనా ఇంకా ఎవరికైనా రమేష్ పేపర్ విక్రయించాడా, ఎలక్ట్రానిక్ డివైజ్ వాడి ఇంకెంత మంది టీఎస్ పీఎస్సీ ఎగ్జామ్ రాశారోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తమ జీవితాలు నాశనం అవుతున్నాయంటూ 30 లక్షల మంది అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్న పరీక్షలనైనా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, టీఎస్ పీఎస్సీని కోరుతున్నారు.స్కూల్ పిల్లలు చెప్పే (ం+ః)2 ఫార్ములాలు సైతం ఏఈ ఎగ్జామ్ టాపర్లు చెప్పలేకపోయారు. కేవలం రెండు నెలల్లోనే ఎగ్జామ్ లో రాసిన ఆన్సర్లను చెప్పలేక కొందరు నీళ్లు నమిలారు. దాంతో ఏ స్థాయిలో పేపర్ లీక్ అయింది, మరిన్ని అరెస్టులు జరుగుతాయని అర్థమవుతోంది.

# బల్దియాలో ఎన్నికల ఫీవర్

**హైదరాబాద్ :**

మహానగరంలోని కోటిన్నర మందికి అత్యవసరమైన సేవలందించే బల్దియాకు ఎలక్షన్ ఫీవర్ పట్టుకుంది. ట్యాక్స్ కలెక్షన్ చేయాల్సిన ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లకు ఇప్పటికే రిపీటెడ్ ఓట్లను గురించి విధులను అప్పగించిన సంగతి తెలిసిందే. ఒక్కో ఇంటి నెంబర్‌పై నమోదై ఉన్న ఓటర్లవివరాలను క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేయటంలో ట్యాక్స్ సిబ్బంది బిజీగా ఉంది. దీనికి తోడు మళ్లీ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ మొదలుకావటంతో కొత్త ఓటర్ల నమోదు, తప్పొప్పులను సరిచేయటం వంటి విధుల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది బిజీగా ఉంది. దీనికి తోడు హైదరాబాద్ జిల్లా పరిధిలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇదివరకే నియమితులైన ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ)లకు కూడా శిక్షణ ఇచ్చారు. వీరికి ట్యాక్స్, ఇతర విభాగాల సిబ్బంది ఓట్లు, పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలా వెరిఫై చేయాలన్న అంశంపై మంగళవారం శిక్షణ పూర్తి చేశారు. కానీ బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించిన రిపీటెడ్ ఓట్ల గుర్తింపు ప్రక్రియ సత్ఫలితాలనిస్తుందని అధికారులు చెబుతున్నారు.ముషీరాబాద్ నియోజకవర్గంలొ ఒకే ఇంటి నెంబర్ పై సుమారు 70 నుంచి 80 ఓట్లు నమోదైనట్లు గుర్తించి, వాటిలో అసలైన ఓట్లను గుర్తించే ప్రక్రియ వేగంగా జరుగుతున్నట్లు వెల్లడించారు. ఎలక్షన్ డ్యూటీలు అప్పగించిన మరికొందరు బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు తమకు కేటాయించిన ఏరియాలోని బీఆర్ఎస్, మజ్లీస్ నేతలను ఆశ్రయించి ఓటర్ల సమాచారాన్ని క్రాస్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు ఇదివరకు పోలింగ్ స్టేషన్‌గా వినియోగించిన భవనం కండీషన్, దానిలో మౌలిక వసతుల పరిస్థితులపై నివేదికలు ఇచ్చే బాధ్యతలను కూడా కలెక్షన్ స్టాఫ్‌కే అప్పగించినట్లు సమాచారం.బల్దియా ప్రధాన ఆర్థిక వనరైన ప్రాపర్టీ ట్యాక్స్ క్షేత్రస్థాయి కలెక్షన్‌కు అధికారులు పూర్తిగా బ్రేక్ వేశారనే చెప్పవచ్చు. కలెక్షన్ చేయాల్సిన సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీలు అప్పగించటంతో పాటు ఖచ్చితంగా నిర్వహించేలా అల్టిమేటమ్ కూడా జారీ చేయటంతో సిబ్బంది తమకు కేటాయించిన ఏరియాల్లో ఎలక్షన్ డ్యూటీలు చేస్తున్నారు. మరీ ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో జరిగే వసూళ్లపైనే అధికారులు ఆశలు పెట్టుకున్నారు. పైగా ఏప్రిల్‌లో ఎర్లీబర్డ్‌ను అమలు చేసి ఏకంగా రూ.780 కోట్లను వసూలు చేసుకున్న అధికారులు జూలైలో మళ్లీ మొండిబకాయిల వసూళ్ల చేయనున్నారు. దీని కోసం అమలు చేసే వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీం వచ్చే వరకు కలెక్షన్ స్టాఫ్‌ను ఎలక్షన్ డ్యూటీలకు వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం.జీహెచ్ఎంసీ పరిధిలో వార్డు పాలనవ్యవస్థను తీసుకువచ్చే ప్రక్రియను సర్కారు వేగవంతం చేయటం కూడా ఎలక్షన్ స్టంటేనా? అన్న చర్చ జరుగుతుంది. అధికారపార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి వెళ్లాలన్న అధిష్టానం ఆదేశాల మేరకు నగరంలో కూడా ప్రజల కోసం అధికార పార్టీ ఏదో చేస్తుందన్న ఆలోచనను ప్రజల్లో కల్పించేందుకే వార్డుల వారీగా పాలన వ్యవస్థకు తెరదీసినట్లు విమర్శలున్నాయి. కలెక్షన్ స్టాఫ్ ఎలక్షన్ డ్యూటీలు చేస్తుండగా, మిగిలిన వివిధ విభాగాల సిబ్బంది వార్డు ఆఫీసుల ఏర్పాటు, అందుకు కమ్యూనిటీ హాళ్ల గుర్తింపు వంటి పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

# ఆరిజన్ డెయిరీ ఎండీ శేజల్ సూసైడ్ అటెంప్ట్

**న్యూఢిల్లీ :**

తెలంగాణ రాష్ట్రంలోని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను వేధిస్తున్నారంటూ గత కొంతకాలంగా ఢిల్లీలో ఆందోళన చేస్తున్న ఆరిజన్ డెయిరీ ఎండీ శేజల్ ఆత్మహత్యాయత్నం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆమె విషం తాగారు. దీంతో వెంటనే స్పందించిన తోటివారు శేజల్‌ను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది. అయితే.. దుర్గం చిన్నయ్య తనను మానసికంగా , లైంగికంగా వేధిస్తున్నారని బోడపాటి శేజల్ గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేపై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాతి రోజు నుంచి ఢిల్లీలోని తెలంగాణ భవన్, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నారు.

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తమను మోసం చేశాడని, తన వద్దకు అమ్మాయిలను పంపించాలని, కోర్కెలు తీర్చాలని బెదిరిస్తున్నాడని శేజల్? కొంత కాలంగా ఆరోపిస్తున్నారు. అడిగిన డబ్బులు ఇవ్వలేదని కక్షగట్టి తప్పుడు కేసులు పెట్టించి తమను అరెస్టు చేయించాడని అంటన్నారు. బెల్లంపల్లిలో డెయిరీ ఏర్పాటుకు సహకరించినందుకుగానూ ? తన వాళ్లకు వాటా కోరడమే గాకుండా తన కోర్కెలు తీర్చాలని వేధించడంతో బ్రోకర్ల ద్వారా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్?కే అమ్మాయిలను పంపించినట్టు శేజల్ దంపతులు గతంలో ?రోపించారు. దీనికి సంబంధించి చిన్నయ్య 91606 13141 ఫోన్ నంబర్ నుంచి అమ్మాయిలను 'ట్యాబ్లెట్' అంటూ కోడ్ లాంగ్వేజ్‌లో లో చేసిన వాట్సాప్ చాటింగ్ గా పేర్కొంటూ కొన్ని స్క్రీన్ షాట్లు, అమ్మాయిల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. హైదరాబాద్?లో నివాసం ఉండే ఆదినారాయణ గత ఏడాది ఆగస్టులో బెల్లంపల్లిలో ఆరిజిన్ డెయిరీ ప్రారంభించారు. కన్నాల శివారులో నేషనల్ హైవే 363 పక్కన బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నిర్మాణానికి ఎమ్మెల్యే చిన్నయ్య భూమిపూజ చేశారు. యూనిట్ కోసం రెండెకరాల అసైన్డ్ భూమినీ చిన్నయ్యే ఇప్పించాడని ప్రచారం జరిగింది. బర్రెల యూనిట్లు ఇస్తామని ఆదినారాయణ, శేజల్ తమ నుంచి రూ.3.50 లక్షల చొప్పున వసూలు చేసి మోసగించారని పలువురు పాడి రైతులు జనవరిలో నియోజకవర్గంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆదినారాయణ, శేజల్‌ను ను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ జైలుకు రి తరలించారు. బెయిల్‌పై రిలీజైన వారు ఎమ్మెల్యే చిన్నయ్యపై ఆరోపణలు చేస్తూ వాట్సాప్ చాటింగ్ లిస్ట్ బయటపెట్టారు. డబ్బులు అడిగితే ఇవ్వనందుకే తమపై అక్రమ కేసులు పెట్టించాడని ఆరోపించారు. తనను వేధింపులకు గురిచేశాడంటూ శేజల్ సోమవారం ఓ ఆడియో రికార్డ్? కూడా రిలీజ్ చేశారు. అప్పట్నుంచి తనకు న్యాయంచేయాలని శేజర్ పలు చోట్ల ఆందోళనలు చేశారు. తాజాగా మానవహక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు.అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాత్రం సబ్సిడీపై గేదెల యూనిట్లు ఇస్తామని చెప్పి బెల్లంపల్లి ప్రాంతంలో చాలామంది రైతుల దగ్గర రూ.3.50 లక్షల చొప్పున వసూలు చేశారు. యూనిట్లు ఇవ్వకుండా రైతులను మోసగించారు. బాధిత రైతులు నన్ను సంప్రదించడంతో డెయిరీ నిర్వాహకులను పోలీసులకు పట్టిచ్చానని చెబుతున్నారు. వారితో తనకెలాంటి సంబంధాలు లేవంటున్నారు.

# నిర్లక్ష్యంగా కాళోజీ వర్సటీ

**వరంగల్ :**

నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎమ్‌సీ) రద్దు చేసిన మూడు ప్రైవేటు మెడికల్ కాలేజీల అంశంలో కాళోజీ వర్సిటీ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇంటర్నల్ తనిఖీలు సమర్థవంతంగా చేయకపోగా, వెబ్?సైట్?లో కూడా ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ ను అప్‌డేట్ చేయడం లేదు. దీంతో విద్యార్థులకు చిక్కులు తప్పడం లేదు. కౌన్సిలింగ్ కంటే ముందే కాలేజీల స్టేటస్?ను అప్?లోడ్?చేసి ఉంటే విద్యార్థులకు ఈ సమస్యలు వచ్చి ఉండేవి కావని నిపుణులు అంటున్నారు. మరోవైపు మెడికల్ కాలేజీల రద్దు ఆర్డర్ ను ఇప్పటి వరకు వర్సిటీ వెబ్?సైట్?లో పెట్టలేదంటే పరిస్థితి ఏ విధంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఎన్?ఎంసీ క్యాన్సల్? చేసిన తర్వాత కూడా కాళోజీ వర్సిటీ ప్రైవేట్? మెడికల్? కాలేజీల వివరాలు గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలకు దారి తీస్తున్నది. మరోవైపు ప్రభుత్వం నుంచి కూడా ఎలాంటి అదేశాలు లేకపోవడంతో విద్యార్థులంతా తలలు పట్టుకుంటున్నారు. దాదాపు ఆరు వందల మంది విద్యార్థుల జీవితాలు ప్రశ్నర్ధకంగా మారాయి. రాష్ట్రంలో ఏ తప్పు జరిగినా సర్కార్ కమిటీలు పేరిట కాలయాపన చేస్తున్నది. వాస్తవానికి మెడికల్ ?కాలేజీలు అంశంలో కమిటీ వేసినట్లు ప్రచారం జరిగిందే కానీ సర్కార్? ఎక్కడా అధికారికంగా ప్రకటించలేదు. ఇక్కడ మిస్టేక్? స్పష్టంగా కనిపిస్తున్నా, ఇంకా కమిటీ వేయడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ఎమ్?ఎన్?ఆర్? మెడికల్ కాలేజీలో కేవలం 70 మంది ఎండీ స్టూడెంట్స్ ఉన్నారు. ఈ కాలేజీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నదంటూ రద్దు చేసిన ఎన్?ఎంసీ వెంటనే ఇక్కడ ఉన్న పీజీలను ప్రభుత్వ కాలేజీల్లోకి మార్చాలని వర్సిటీకి ఆదేశాలు జారీ చేసింది. కానీ కాళోజీ వర్సిటీ అధికారులు అవేమీ పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఎన్?ఎంసీ చెప్పినట్లు పీజీ విద్యార్థులను ఇతర కాలేజీల్లోకి పంపితే ఇప్పట్లో మళ్లీ పర్మిషన్?రావడం కష్టం. దీంతో ఎంఎన్ఆర్ యాజమన్యం వర్సిటీతో అంతర్గత ఒప్పందాలు కుదుర్చుకున్న దేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 250 పీజీ సీట్లు పెంచాలని ప్రభుత్వం, వర్శిటీ వారం రోజుల క్రితమే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది .అయితే 250 సీట్లు పెంచాలని అడిగినప్పుడు 70 మంది పీజీ విద్యార్థులను ఇప్పుడు ఎందుకు మార్చలేకపోతున్నారని విద్యార్థుల నుంచి ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత పదిరోజుల నుంచి పీజీ మెడికల్ విద్యార్థులు కాలేజీ మానేసి అధికారుల చుట్టూ వర్శిటీ చుట్టూ తిరుగుతున్నా వారిని ఇతర కాలేజీలకు మార్చకుండా ఆఫీసర్లు చిక్కులు సృష్టిస్తున్నారు. అసలు సీట్లు సర్దుబాట్లు సాధ్యమేనా ? అనే అంశంపై కూడా విద్యార్థులకు క్లారిటీ ఇవ్వడం లేదు. ప్రభుత్వం కూడా మౌనంగా ఉండటంతో విద్యార్థులు వర్సిటీపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు

# మూడు కేసుల్లో 62ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**కడప**

సిద్ధవటం, రాజంపేట, తంబళ్లపల్లి ప్రాంతాల్లో జరిగిన మూడు సంఘటనల్లో 62ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, 5గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డీఐజీ ఎస్.సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీలు మురళీధర్, చెంచురాజు అధ్వర్యంలో మూడు బృందాలు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి.రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానంద టీమ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మౌనికతో కలిసి సిద్ధవటం రేంజ్, ముత్తుకూరు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు.శనివారం ఉదయం 4గంటల సమయంలో దబ్బకోన ఫారెస్ట్ ఏరియా చేరుకునే సరికి కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు.వారిని చుట్టుముట్టగా దుంగలను పడేసి చీకట్లో పారిపోయారు అయితే 5గురిని పట్టుకోగలిగారు.పట్టుబడిన వారిని నెల్లూరు జిల్లా మర్రిపాడుకు చెందిన చిల్పం సాంబయ్య (44),



యడమకంటి రమణయ్య (53), కడప జిల్లా కుంటగిరికి చెందిన ముద్దా నరసింహులు (46), ఖాజీపేటకు చెందిన నక్కా వెంకటేష్ (62), బందేవేల్ టౌన్ కు చెందిన వనం చెన్నయ్య (70)లను అరెస్టు చేశారు.వీరి నుంచి 753కిలోల బరువు గల 26ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు.అదే విధంగా ఆర్ ఐ కే.సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వినోద్ కుమార్ టీమ్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట తుమ్మలబైలు సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు.కరుకు ఏరు ప్రాంతం వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు.వీరిని హెచ్చరించి చుట్టుముట్టే లోపు దుంగలను పడేసి పారిపోయారు.ఆ ప్రాంతంలో 8ఎర్రచందనం దుంగలు లభించాయి.మరో సంఘటనలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ టీమ్ పోరుమామిళ్ల మండలం, తంబళ్లపల్లి సెక్షన్ నుంచి కూంబింగ్ చేపట్టారు.నాగలకుంట్ల పోస్టు, రామేశ్వరం గ్రామంలో రాచకొండ రామయ్య ఇల్లు గ్రామం చివర ఉండటంతో అనుమానం వచ్చి అక్కడుకు చేరుకున్నారు.టాస్క్ ఫోర్సు సిబ్బందిని చూసిన రామయ్య అక్కడ నుంచి పారిపోయాడు.అతను ఇదివరకు ఫారెస్ట్ వాచర్ గా పనిచేసినట్లు తెలుసుకున్నారు.ఇంట్లో సోదా చేయగా, 28ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.మొత్తం 62ఎర్రచందనం దుంగల విలువ రూ.60లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.ఈ మూడు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో నమోదు చేయగా, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ మోహన్ నాయక్ విచారిస్తున్నారు.ఈ ఆపరేషన్లలో పాల్గొన్న బృందాలకు డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

# టీఎస్‌పీఎస్సీ లీకుల కేసులో ఇంకెన్ని అరెస్టులు ?

**హైదరాబాద్ :**

మొదట పేపర్ లీక్.. తర్వాత కాపీయింగ్.. తర్వాత మాల్ ప్రాక్టీస్ ఇలా చెప్పుకుంటూ పోతే టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో అనేక కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపుగా ప్రతి రోజూ అరెస్టులు చూపిస్తున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయం నుంచే కాకుండా వివిధ పరీక్షా కేంద్రాల నుంచి కూ డా పేపర్లు బయటకు వెళ్లాయని చెప్పి తాజాగా కీలక సూత్రధారిగా విద్యుత్ శాఖ డీఈ రమేష్‌ని అరెస్ట్ చేశారు. ఇప్పుడు ఆయనను కస్టడీకి తీసుకుని అసలు కుట్రను బయటకు లాగాలని అనుకుంటున్నారు. డీఈఈ రమేష్ హైదరాబాద్‌లోని లంగర్ హౌజ్ ప్రాంతానికి చెందిన ఓ పరీక్షా కేంద్రం ఇన్విజిలేటర్‌తో ఒప్పందం కుదుర్చుకుని ఆయన ద్వారా ప్రశ్న పత్రాలను తెప్పించారు. పరీక్ష ప్రారంభమైన ఐదు నిముషాల్లోనే రమేష్‌కు వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం చేరేదని వెంటనే ఆయన సమాధానాలు సిద్ధం చేసి ఎంపిక చేసిన అభ్యర్థులకు బ్లూటూత్ ద్వారా చేరవేసేవారని సిట్ గుర్తించింది. సమాధానాలు సిద్ధం చేసేందుకు ఆర్టీసీ క్రాస్ రోడ్, మలక్‌పేటలలో రమేష్ రెండు ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నరా?. వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం చేరవేసినందుకు ఇన్విజిలేటర్ తో రమేష్ ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్‌గా కొంత మొత్తం చెల్లించినట్టు గుర్తించారు. పరీక్షలకు హాజరైన 11 మంది అభ్యర్థులకు చెవిలో ఇమిడిపో యేలా బఠాణి గింజంత స్పీకర్ అమర్చి వాటి ద్వారా సమాధానాలను చేరవేసి నట్టు సిట్ గుర్తించింది. పరీక్ష అనంతరం చెవిలో నుండి దాన్ని బయటికి తీసేందుకు మ్యాగ్నటిక్ పరికరాన్ని విని యోగించినట్లు నిర్ధారించారు. ఇప్పటివరకు పేపర్ లీకేజీ కేసులో సిట్ 43 మందిని అరెస్టు చేసింది. పేపర్ లీకేజీ తో సంబంధం ఉన్న 50 మందిని కమిషన్ డిబార్ చేసింది.

# హైదరాబాద్‌లో భిన్న వాతావరణం..

**హైదరాబాద్ :**

ఎండ కుజడిసి ప్రజలు ఇంట్లోనే ఉండడానికి ఆసక్తిని చూపించారు. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గరిష్ట స్థాయికి చేరుకుందని తెలుస్తోంది. వేసవి కాలంలో భిన్న వాతావరణం చోటు చేసుకుంది. ఓ వైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి.. మరోవైపు ఎండలు మండిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదవుతుంది. గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్ నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య స్థిరంగా ఉంది.శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ సెలవుదినం కారణంగా పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల సహా శుక్రవారం మూసివేశారు. ఎండ వేడికి జడిసి ప్రజలు ఇంట్లోనే ఉండడానికి ఆసక్తిని చూపించారు. దీంతో నగరంలోని అనేక ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయి. ముఖ్యంగా సాయంత్రం 4 గంటల సమయంలో 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత గరిష్ట స్థాయికి చేరుకుందని తెలుస్తోంది.నగరంలో ఖైరతాబాద్, సెరిలింగంపల్లి, గచ్చిబౌలి పరిధిలోని ప్రాంతాల్లో గరిష్టంగా 43 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, ఆ తర్వాత చార్మినార్, రామచంద్రపురం (బీహెచ్ఈఎల్ ఏరియా)లలో గరిష్ట ఉష్ణోగ్రత 41.8 డిగ్రీల సెల్సియస్ నుంచి 41.6 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదైంది.

రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధిక స్తాయిలో నమోదవుతున్నాయి. నల్గొండలో గరిష్టంగా 46.8 డిగ్రీల సెల్సియస్, ఖమ్మంలో 46.6 డిగ్రీల సెల్సియస్, పెద్దపల్లిలో 46.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ నుంచి 46 డిగ్రీల సెల్సియస్ మధ్య స్థిరంగా నమోదయ్యాయి. కొద్ది రోజుల పాటు తెలంగాణలో విపరీతమైన వేడి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ..?

**హైదరాబాద్ :**

తెలంగాణలో కొత్త పార్టీ అంశంపై జోరుగాప్రచారం జరుగుతోంది. తెలంగాణ సెంటిమెంటే అస్త్రంగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిపోయింది. ఈ క్రమంలో తెలంగాణ సెంటిమెంట్ ను ఉపయోగించుకునేందుకు కొత్తగా టీఆర్ఎస్ పార్టీని కొంత మంది కీలక నేతలు మళ్లీ ప్రారంభించాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. టీఆర్ఎస్ అనే పేరు ఉంటుంది కానీ.. తెలంగాణ రాష్ట్ర సమితి కాదు.. తెలంగాణ రాజ్య సమితి లేదా తెలంగాణ రైతు సమితి అనే పేరు పెట్టే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికీ ఈ పార్టీకి సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు పూర్తయ్యాయని చెబుతున్నారు.తెలంగాణలో ఏర్పాటయ్యే కొత్త పార్టీ వ్యూహంలో పాలు పంచుకుంటున్నదెవరన్నది చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 20 మంది కీలక నేతలు కొత్త పార్టీ ఏర్పాటులో పాలు పంచుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. వీళ్లంతా పొంగులేటి, జూపల్లితో రహస్యంతా మంతనాలు జరుపుతున్నట్టు చెబుతున్నారు. ప్రజాబలం ఉండి.. మూడు పార్టీల్లో ఇమడలేక పోతున్నవారు కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్, బీజేపీ నుంచి అసంతృప్తులు, బీఆర్ఎస్ లో మొదటి నుంచి కొనసాగుతూ పదవులు దక్కని వారు కొత్త పార్టీ వైపు చూస్తున్నట్టు తెలంగాణ రాజకీయవర్గాలు చెబుతున్నాయి. పొంగులేటి, జూపల్లి కృష్ణారావును తాను బీజేపీలో చేరాలని ఆహ్వానించానని, వారు తనకే కౌన్సెలింగ్ ఇస్తున్నారని ఈటల రాజేందర్ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఆ నేతకు వాళ్లేం కౌన్సెలింగ్ ఇచ్చారు..? ఏం మాట్లాడారన్నది ఆసక్తికరంగా మారింది. దీనికి కొనసాగింపుగా జూపల్లి కృష్ణారావు బీజేపీకి చెందిన నలుగురైదుగురు నేతలు తనతో టచ్ లో ఉన్నారన్నారు. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పనిచేస్తూ ఇప్పటి వరకు పదవులు దక్కని నేతలు, టికెట్లు రావనుకొనే వారు కొత్త పార్టీ వైపు చూస్తున్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్, టీడీపీ నుంచి గెలిచి ప్రస్తుతం బీఆర్ఎస్ లో కొనసాగుతున్న ఎమ్మెల్యేల సెగ్మెంట్లలో వర్గపోరు ఉంది. పలువురు ఎమ్మెల్యేలు తాజాగా తమ పరిస్థితి ఏమిటని సర్వేలు కూడా చేయించుకుంటున్నారు. ఇలాంటి నేతలంతా కొత్తగా ఏర్పడబోయే పార్టీ వైపు చూస్తున్నట్టు సమాచారం. దాదాపు పది మంది వరకు పొంగులేటి, జూపల్లితో టచ్ లోకి వెళ్లినట్టు తెలుస్తోంది. తెర వెనుక ఆర్థికంగా బలమైన నేతలే ఉన్నారని చెబుతున్నారు. ఇప్పటికే తెర వెనుక పార్టీకి సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయని చెబుతున్నారు. కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చుకున్న అంశాన్ని ఉపయోగించుకుని తెలంగాణ సెంటిమెంట్‌తో కొత్త పార్టీ రేపి.. మంచి విజయం సాధించాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. టీఆర్ఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్న లక్ష్యంతో ఈ పార్టీ ఏర్పాటవుతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని... టీఆర్ఎస్ పేరుతో మరో పార్టీ ఉంటే అది? బీఆర్ఎస్‌కే నేష్టమని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. కొత్త పార్టీలో కీలకమయ్యే నేతల్లో అత్యధిక మంది లక్ష్యం కూడా టీఆర్ఎస్ పార్టీని ఓడించడమే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మరో నేత కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆయన తన పై కుట్రలు చేస్తున్నారని.. దెబ్బకు దెబ్బ తీయాలన్న లక్ష్యంతో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఉద్యమ బ్యాక్ గ్రౌండ్ ఉండటం ఆయనకు ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మొత్తంగా ఈ రాజకీయ పార్టీ అంశం ఉద్ధృతంగా తెరపైకి వచ్చి.. తెలంగాణ అంశానికి దూరంగా జరగడం ఇష్టం లేని నేతలు ఈ పార్టీలో చేరితే.. బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఈ పార్టీని ఎప్పుడు తెరపైకి తెస్తారా అన్నది ఉత్కంఠగా మారింది.

# విమ్స్ లో తొలిసారి అవయవ మార్పిడి

**విశాఖపట్నం**

విశాఖ విమ్స్ మరో మైలురాయిని చేరుకుంది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి అవయవాలు సేకరించి రాష్ట్రంలోనే తొలి ప్రభుత్వ ఆస్పత్రిగా రికార్డు నమోదు చేసింది. సాధారణంగా బ్రెయిన్ డెడ్ కేసులకు సంబంధించి కార్పొరేట్ ఆస్పత్రుల్లో మాత్రమే అవయవాలు సేకరిస్తుంటారు. మొదటిసారి విమ్సో బ్రెయిన్ డెడ్ మహిళ నుంచి అవయవాలు సేకరించి నలుగురి జీవితాల్లో వెలుగులు నింపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన పి చంద్రకళ గత నెల 31న తీవ్ర తల నొప్పితో అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు. వైద్యం నిమిత్తం ఆమెను విమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. న్యూరో సర్జరీ వైద్యుల ఆధ్వర్యంలో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి తలలో తీవ్ర రక్తస్రావం జరిగినట్టు గుర్తించారు. నివారణకు వైద్య బృందం తీవ్రంగా శ్రమించినప్పటికీ నియంత్రణలోకి రాకపోగా శరీరంలో ఒక్కొక్క అవయవం పనిచేయడం మానేశాయి.

దీంతో వైద్యులు చంద్రకళను బ్రెయిన్ డెడ్గా ధ్రువీకరించారు. ఈ విషయం తెలుసుకున్న విమ్స్ డైరెక్టర్, జీవన్దాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు మహిళ కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయవదానానికి ముందుకు వచ్చేలా ప్రోత్సహించారు. కుటుంబ సభ్యుల పూర్తి అనుమతితో ఆమె నుంచి రెండు కిడ్నీలు, రెండు కళ్లను సేకరించారు. రెండు కిడీ?లను విశాఖ నగరంలోని అపోలో, కేర్ ఆస్పత్రులకు, రెండు కళ్లను ఎల్వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి కేటాయించారు. జీవన్దాన్ ప్రొటోకాల్ ప్రకారం ఆ అవయవాలను అవసరమైన రోగులకు అందించారు.చంద్రకళ మృతదేహానికి విమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ఆమె భౌతికకాయం వద్ద సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేశారు. అనంతరం డైరెక్టర్ డాక్టర్ రాంబాబు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు అవయవదానం చేసినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2900 మంది రోగులు అవయవాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు ఎవరైనా అవయవాలు దానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. మూఢనమ్మకాలు వీడాలని విజ్ఞప్తి చేశారు.

# ముందస్తు ఎన్నికల దిశగా మోడీ...?

### -మారిన రాజకీయ పరిస్థితులే కారణం

**న్యూఢిల్లీ**



లోక్ సభకు ముందస్తు ఎన్నికలు జరుగుతాయా. ఆ దిశగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పావులు కదుపుతోందా. ప్రధాని నరేంద్ర మోడీ టీం దీని మీద సీరియస్ గా ఆలోచిస్తున్నారా. అంటే ఇవన్నీ ఊహాగానాలే. రాజకీయాల్లో ఊహాగానాలే ఎక్కువ ఉంటాయి. అలాంటి ఊహాగానాలే కొన్ని సార్లు ఏమీ పాలుపోని రాజకీయ పెద్దల బుర్రలకు ఎక్కేసి నిజాలు అవుతూంటాయి కూడా. ఏది ఏమైనా ఇపుడు దేశ రాజకీయాలో కిక్కెక్కించే న్యూస్ గా పార్లమెంట్ కి ముందస్తు వార్త హల్ చల్ చేస్తోంది.దేశంలోని చాలా రాష్ట్రాలకు డిసెంబర్ లో ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటే లోక్ సభకూ ఎన్నికలు పెడితే ఎలా ఉంటుంది అన్నదే బీజేపీ పెద్దల ఆలోచనని ప్రచారం అయితే సాగుతోంది. దానికి ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాలే కారణం అని అంటున్నారు కర్నాటకలో కాంగ్రెస్ అదిరిపోయే విజయాన్ని సాధించింది. దాంతో కాంగ్రెస్ తో పాటు విపక్షాలు కూడా జోరు పెంచేశాయి.వారం పది రోజుల పాటు మోడీ కర్నాటక అంతటా తిరిగినా కూడా ఫలితం లేకపోయింది. దాంతో మోడీ హవా మెల్లగా తగ్గుతోంది అన్న సంకేతాలను కర్నాటక ఫలితాలు ఇచ్చేశాయని అంటున్నారు. అదే టైం లో చతికిలపడిన విపక్షానికి ఊపు వచ్చేసింది.ఇక ఇపుడు చూస్తే మరో సెమీ ఫైనల్స్ కాచుకుని ఉంది. అదే తెలంగాణా రాజస్థాన్ మధ్యప్రదేశ్ చత్తీస్ ఘడ్ వంటి చోట్ల ఎన్నికలు ఉన్నాయి. ఇందులో మధ్యప్రదేశ్ రాజస్థాన్ పెద్ద స్టేట్స్.వీటిలో అయిదేళ్లకు ఒకమారు అధికారం మార్చే రాజస్థాన్ మీద బీజేపీకి హోప్స్ ఉన్నాయి. మధ్యప్రదేశ్ లో మాత్రం గత ఎన్నికల్లో బీజేపీని అతి పెద్ద పార్టీగా గెలిపించినా జనాలు మెజారిటీ ఇవ్వలేదు. అయితే కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలను తిప్పుకుని వారి చేత రాజీనామాలు చేయించి అక్కడ ర్కార్ బీజేపీ నిలబెట్టుకుంది. అంటే పదేళ్ళ పాటు బీజేపీ పాలన అక్కడ అలా సాగింది అన్న మాట.మరి అక్కడ యాంటీ ఇంకెంబెన్సీ తీవ్రంగా ఉంటుందనే చెప్పాలి.అదే కనుక జరిగితే ఒక పెద్ద స్టేట్ అది కూడా హిందీ బెల్ట్ లో బీజేపీ కోల్పోతుంది. ఇది జరిగితే బీజేపీకి గట్టి దెబ్బ పడక మానదు అంటున్నారు. ఇక తెలంగాణాలో కేసీయార్ మళ్లీ గెలిచినా కాంగ్రెస్ గెలిచినా కేంద్రంలోని బీజేపీకి ఇబ్బందులు స్టార్ట్ అవుతాయని అంటున్నారు.అందుకే గుప్పిట మూసి ఉంచుతూనే ఈ రాష్ట్రాలతో పాటే కేంద్రం కూడా డిసెంబర్ లో ముందస్తు ఎన్నికలకు వెళ్తే టోటల్ గా రిజల్ట్ ని చూసుకోవచ్చు అది ప్లస్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని బీజేపీ పెద్దలు ఆలోచిస్తున్నారు అని ప్రచారం అయితే సాగుతోంది.ఇందులో నిజమెంతో తెలియదు కానీ ఇప్పటికే ఏపీలో ముందస్తు ఊహాగానాలు ఉన్నాయి. ఈ మధ్యనే ఢిల్లీ వెళ్ళి వచ్చిన జగన్ కేంద్ర పెద్దలతో ముందస్తు మాటను చెప్పి ఉంటారని వారి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చి ఉంటుందని అంటున్నారు. జగన్ కి ఓకే చెబుతున్న వేళ కేంద్ర పెద్దల మదిలో ఈ ఆలోచన ఉండొచ్చని వెరసి డిసెంబర్ కే దేశ వ్యాప్త ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుంది అని ఊహాగానాలు మరత్రం ఊపందుకుంటున్నాయి. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. కాబట్టి ఏమో డిసెంబర్ లో కురుక్షేత్ర సంగ్రామం జరగవచ్చేమో. వెయిట్ అండ్ సీ.

# ఒడిషాకు ఏపీ అధికారులు, వైద్యులు

**విశాఖపట్నం**

ముగ్గురు ఐ ఎ ఎస్, ముగ్గురు ఐ పీ ఎస్ అధికారుల బృందం తో కలిసి రైలు ప్రమాద ఘటనా స్థలానికి వెళుతున్నామని మంత్రి అమర్నాథ్ అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తాం అని తెలియజేశారు. అవసరమైతే ఎయిర్ లిఫ్ట్ చేయమని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన వైద్య బృందాలు ఘటనా స్థలికి మరికాసేపట్లో చేరుకుంటాయి. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసామన్నారు. ఎవరైనా మొబైల్ కు రెస్పాండ్ అవ్వని ప్రయాణికులను గుర్తించే పనిలో ఉన్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. సహాయక చర్యల కోసం ముగ్గురు ఐపీఎస్ అధికారులను కూడా ఇందుకోసం అపాయింట్ చేశారు. ఖరగ్పూర్ షాలిమార్ ప్రాంతాల నుంచి తెలుగువారు కోరమండల్ ఎక్స్ప్రెస్ లో ప్రయాణిస్తున్నారు. శ్రీకాకుళం పరిసర జిల్లాలో ఉన్న ఆసుపత్రి సిబ్బందిని వైద్యులను అంబులెన్స్లను ఘటనా స్థలానికి పంపించాలని సీఎం ఆదేశించారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించేందుకు ఎంత ఖర్చైనా వెనకాడమని సీఎం చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నుంచి 104, 108 వాహనాలతో తో పాటు డాక్టర్లను కూడా తరలిస్తున్నామని మంత్రి అన్నారు.

# మృతులు, క్షతగాత్రల వివరాలు అందించాలి

**విజయవాడ**

ఒడిషా రైలు ప్రమాద బాధిత కుటుంబాలకు చెందిన వారు పాస్పోర్ట్ ఫోటోలతో గ్రామ వార్డు సచివాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తక్షణం సంప్రదించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీ రావు ప్రకటనలో కోరారు. శు క్రవారం రాత్రి ఒరిస్సా లోని బాలేశ్వర్ జిల్లా బహానాగ్ రైల్వే స్టేషన్ సమీపం లో ఘోర రైలు ప్రమాదం లో భారీగా మృతులు , క్షతగాత్రులు, గాయాలు బారిన పడినట్లుగా సమాచారం. ఈ ప్రక్రియలో భాగంగా ఘటన లోని బాధితులను గుర్తించేందుకు ఫోటో లు పంపవలసినదిగా విజ్ఞప్తి చేసారు. ఆ రైలులో ప్రయాణిస్తున్న జిల్లాకు చెందిన వారి యొక్క కుటుంబ సభ్యులు, బంధువుల ఫోటో లు పంపాలనిఫోటోల ద్వారా క్షత్రగాత్రులను గుర్తించడానికి అవకాశం ఉన్నందున తక్షణం స్పందించి మీ పరిధిలో గ్రామ వార్డు సచివాలయలను, తహశీల్దార్ కార్యాలయం ను ఫోటో లతో కూడిన సమాచారం అందించాలని అన్నారు. మృతుల్లో పదుల సంఖ్యలో తెలుగు వారు వుండే అవకాశం వుందని, ఈ రైలు ప్రమాదంలో ఎన్టీఆర్ జిల్లా వారు ఎవరైనా ఉంటే వారి సమాచార వివరాల కోసం జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సమాచారం కొరకు 0866-2575833 ఫోన్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దిల్లిరావు కోరారు

# అసెంబ్లీ ఎన్నికలపైనే బీఆర్ఎస్ ఫోకస్!

### పూర్తిగా పార్టీ కార్యకలాపాలపైనే కేసీఆర్ దృష్టి

**హైదరాబాద్ :**




జాతీయ స్థాయిలో విస్తరణ కోసం పార్టీని భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినా.. ప్రస్తుతానికి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనే దృష్టి కేంద్రీకరించాలని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు భావిస్తున్నట్టు తెలిసింది. మహారాష్ట్రలో పార్టీ కార్యకలాపాల విస్తరణ చేపట్టినా.. అంతకన్నా ముందు తెలంగాణలో పార్టీ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం. దక్షిణాది రాష్ట్రాల్లో వరుసగా తొమ్మిదేళ్లు సీఎంగా పనిచేసిన నేతగా ఇప్పటికే గుర్తింపు పొందిన కేసీఆర్.. మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ ఘనతను సొంతం చేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.ఆత్మీయ సమ్మేళనాల పేరిట ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఎన్నికల సన్నద్ధతను ప్రా రంభించిన కేసీఆర్.. తాజాగా ప్రారంభమైన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను కూడా బీఆర్ఎస్ ఎన్నికల వ్యూహంలో అంతర్భా గం చేస్తున్నారు. 21 రోజుల పాటు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్ఎస్ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ.. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ఆకట్టుకోవడం దిశగా అడుగులు వేస్తున్నారు.దశాబ్ది ఉత్సవాలు పూర్తికాగానే పూర్తిస్థాయిలో ఎన్నికల సమరానికి కార్యాచరణ ప్రకటించేందుకు కేసీఆర్ రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో సభలు, సమావేశాల ద్వారా ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించి.. అక్టోబర్ 10న వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభతో ఎన్నికల సన్నద్ధతను పతాక స్థాయికి తీసుకెళ్లే యోచనలో కేసీఆర్ ఉన్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. జాతీయ స్థాయిలో గ్రాఫ్ పెంచుకునేందుకూ.. రాష్ట్రంలో వరుసగా మూడోసారి అధికారం చేపట్టడం ద్వారా జాతీయస్థాయిలో గ్రాఫ్ పెంచుకోవాలని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలిసింది. ఏడాది చివరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధిస్తే.. 2024 ఆరంభంలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆకర్షణ పెరుగుతుందని సీఎం లెక్కలు వేస్తున్నారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటకలలోని సుమారు 20 లోక్‌సభ స్థానాలపై కేసీఆర్ దృష్టి కేంద్రీకరించే అవకాశముందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. అవసరమైతే పొరుగున ఉన్న మహారాష్ట్రలోని నాందేడ్ లేదా ఔరంగాబాద్ నుంచి కేసీఆర్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అవకాశముందని మహారాష్ట్ర బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పటిదాకా విపక్షాలకు దూరమే! జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలని భావిస్తున్న కేసీఆర్.. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిసేవరకు విపక్ష పార్టీల ఐక్యత కోసం జరుగుతున్న ప్రయత్నాలకు దూరంగా ఉండాలని భావిస్తున్నట్టు తెలిసింది. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లకు తాము సమ దూరమనే సంకేతాలు ఇవ్వకుంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుంటాయనే అభిప్రాయంలో పార్టీ అధినేత ఉన్నారని బీఆర్ఎస్ వర్గాలు వివరిస్తున్నాయి.ఇటీవల ప్రగతిభవన్‌లో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌తో జరిగిన భేటీ సందర్భంగా కూడా జాతీయ రాజకీయాల్లో తమదైన శైలిలో ముందుకు వెళ్తామని కేసీఆర్ స్పష్టం చేశారని అంటున్నాయి. భావసారూప్య పార్టీలతో స్నేహభావంతో వ్యవహరిస్తామని చెప్తూనే.. జాతీయస్థాయిలో విపక్షాల ఐక్యతపై ఆచితూచి అడుగులు వేయాలని సీఎం భావిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడ్డాకే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ల కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ ఉన్నారని అంటున్నాయి...

# మెట్రో టాయ్ లెట్లకు యూజర్ చార్జీలు


**హైదరాబాద్ :**


హైదరాబాద్‌లోని మెట్రో ప్రయాణికులకు అధికారులు షాకిచ్చారు. ఇకనుంచి మెట్రో స్టేషన్లలో పబ్లిక్ టాయిలెట్లు వినియోగించుకోవాలనుకుంటే ఛార్జీలు చెల్లించాల్సిందేనని నిర్ణయించారు. గతకొంతకాలంగా మెట్రో నష్టాలను తగ్గించుకునేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇటీవల రద్దీ ఎక్కవగా ఉండే సమయాల్లో రాయితీని కూడా ఎత్తివేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి దీన్ని అమలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు తాజాగా పబ్లిక్ టాయిలెట్లపై మరో నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో మరుగుదొడ్డికి రూ.5, మూత్ర విసర్జనకు రూ.2 వసూలు చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు.అయితే కొన్ని మెట్రో స్టేషన్లలో మాత్రమే పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిని వినియోగించినందుకు ఇప్పటిదాకా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయలేదు. రాయితీ కోతలు, అధిక ఛార్జీలతో ఇబ్బందులు పడుతున్న మెట్రో ప్రయాణికులకు తాజాగా తీసుకున్న నిర్ణయం మరింత భారం కానుంది.

# ఏపీ ఉద్యోగ సంఘం నేత పరారీ

**విజయవాడ :**


తమ హక్కుల కోసం పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సంఘం నాయకులకు చిక్కులు తప్పడం లేదు. ప్రభుత్వంపై గవర్నర్‌కూ ఫిర్యాదు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారయణ అరెస్టుకు రంగం సిద్ధమైంది. వాణిజ్య పన్నులశాఖలో నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఆయనపై కేసు నమోదు చేసిన ప్రభుత్వం..అరెస్టుకు ఆదేశించింది.రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సూర్యనారాయణ ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు తెలుస్తోంది. వాణిజ్యశాఖలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ప్రభుత్వ ఆదాయానికి ఉద్యోగులు గండికొట్టారని ప్రభుత్వం కేసు పెట్టింది. ఈ కేసులో ఇప్పటికే నలుగుర్ని అరెస్ట్ చేశారు. ఏ-5గా సూర్యనారాయణను చేర్చారు. ఈ కేసును ప్రభుత్వంలోని ఉన్నతస్థాయి నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారని చెబుతున్నారు. పైనుంచి వస్తున్న ఆదేశాల ప్రకారమే విజయవాడ పోలీసులు నడుచుకుంటున్నారు. కేసు నమోదు, అరెస్ట్ వరకు ఏ దశలోనూ వివరాలు బయటకు రాకుండా పకడ్బందీగా జాగ్రత్తలు తీసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసేందుకు వస్తున్నారన్న సమాచారం తెలుసుకుని సూర్యనారాయణ శుక్రవారం ఉదయం నుంచే అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సమాచారం.










Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950